
తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : దర్శనం నారదాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
17 ఫిబ్రవరి 2025
సంపుటి : 230
సంచిక : 2
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## 20న ఢిల్లీ సీఎం ఖరారు...?

- నేడు జరగాల్సిన బీజేపీ శాసనసభా పక్ష సమావేశం వాయిదా
- 23తో ముగియనున్న ఢిల్లీ అసెంబ్లీ పదవీకాలం

న్యూఢిల్లీ తరంగాలు

20న రాంలీలా మైదానంలో ఢిల్లీ కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఉన్నట్టు అధిష్టానం లీకులిస్తోంది.దీనిలో భాగంగా సోమవారం జరగాల్సిన శాసనసభా పక్ష సమావేశం వాయిదా పడినట్టు సమాచారం .అయితే ఈ సమావేశం 19న జరగనున్నది. మరుసటి రోజున కొత్త సీఎం ప్రమాణ స్వీకారం చేసేలా అధిష్టానం సూచనలు చేసినట్టు -మిగతా 2 లో




## 'భూమిపైనే అత్యంత తెలివైన ఎఐ గ్రోక్ 3

- ఎలన్ మస్క్ కీలక ప్రకటన

న్యూయార్క్

ప్రపంచంలో ఉన్న టెక్ దిగ్గజాలన్నీ ఎఐ టెక్నాలజీ డెవలప్‌మెంట్ లో పోటీపడుతున్న నేపథ్యంలో ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ కీలక ప్రకటన చేశారు. మస్క్ నేతత్వంలోని కత్రిమ మేధ సంస్థ 'ఎక్స్ఏఐ' అత్యంత అధునాతనమైన గ్రోక్ 3 సేవలను అందుబాటులోకి తీసుకురానుందని సామాజిక మాధ్యమాల్లో -మిగతా 2 లో



## వలసదారులకు తొలగని కష్టాలు

కాళ్లకు చైన్లు, చేతులకు సంకెళ్లు..

న్యూఢిల్లీ

సరైన పత్రాలు లేని వలసదారుల్ని స్వదేశం తిప్పి పంపు తున్న అమెరికా వారిపై అమానవీ యంగా ప్రవర్తించడం మానడం లేదు. ఎన్ని విమర్శలు, ఆందోళనలు వస్తున్నా అమెరికా ప్రభుత్వం మాత్రం వలస దారుల్ని సంకెళ్లతోనే బంధించి సైనిక విమానాల్లో తరలిస్తోంది. ఈ విషయాన్ని స్వదేశం చేరకున్న భారత వలస దారులు స్వయంగా తెలిపారు. 'డిపోర్టేషన్'లో భాగంగా 116 మంది భారతీ యులతో -మిగతా 2 లో

# ఏసీ గదుల్లోంచి బయటకు రండి

## యువ ఐఏఎస్‌లకు సీఎం రేవంత్‌రెడ్డి చురకలు



- ప్రజలకు చేరువకావాలని దిశానిర్దేశం
- పేదలకు సాయం చేయాలనే ఆలోచన అధికారులకు ఉండాల
- సివిల్ సర్వెంట్స్ అందరికీ ఈ పుస్తకం ఒక దిక్సూచి
- 'లైఫ్ ఆఫ్ ఏ కర్మయోగి' పుస్తకావిష్కరణలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ తరంగాలు

"కొందరు యువ ఐఏఎస్‌లు ఏసీ గదుల్లోంచి బయటకు వచ్చేందుకు కూడా ఇష్టపడట్లేదు. తమవద్దకు వచ్చిన ఫైళ్లను ఏ కొర్రీపెట్టి నిలుపుదల చేయాలా అని ఆలోచిస్తున్నారే తప్ప, ప్రజాసంక్షేమం కోసం ఏం చేద్దాం అనే ఆలోచనలు తగ్గిపోతున్నాయి. కొందరు యువ ఐపీఎస్ అధికారులు శిక్షణ సమయంలోనే యూనిఫామ్ వేసుకొని, సివిల్ తగాదాల్లో తలదూర్చి, సెటిల్‌మెంట్లు చేస్తున్నారని ఆక్షేపించారు. ముఖ్యమంత్రి మొదలు ఇతర ప్రజాప్రతినిధులకు విధుల్లో దిశానిర్దేశం చేసేలా ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల పనితీరు ఉండాలి. రాజకీయ -మిగతా 2 లో



## రాజీవ్‌గాంధీ హిందువే కాదు

కేంద్ర మంత్రి బండి సంజయ్

విద్యానగర్,

రాజీవ్ గాంధీ అసలు హిందువే కాదని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం కరీంనగర్‌లోని అంబేదర్ స్టేడియంలో స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'స్వదేశీ మేళా' ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన బండి సంజయ్ మాట్లాడారు.రాజీవ్‌గాంధీ -మిగతా 2 లో

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు ఖాయం

- బయ్యారం ఉక్కు నాసిరకం
- రిజర్వేషన్లకు బీజేపీ మద్దతు
- కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

వరంగల్,తరంగాలు

మహబూబాబాద్ జిల్లా బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే నిధులు వృథా అవుతాయని, ఆ ప్రాంతంలో దొరికేది నాసిరకం ఖనిజమని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం -మిగతా 2 లో






## భూభారతి జిందాతిలిస్మాత్ లాంటిది

- కేసీఆర్ పర్సనల్ ఎజెండాతోనే ధరణి
- టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్

తరంగాలు-హైదరాబాద్

భూ భారతి అన్ని సమస్యలకు జిందాతిలిస్మాత్ లాంటిదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. కేసీఆర్ తన సొంత ఎజెండాతోనే ధరణిని తీసుకొచ్చారని విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లో తెలంగాణ రెవెన్యూ ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనం, డైరీ, క్యాలెండర్-2025 ఆవిష్కరణ కార్యక్రమంలో -మిగతా 2 లో

# కార్పొరేట్ల రుణ మాఫీ కోసమే కేంద్రం అప్పులు

- ప్రతి బడ్జెట్‌లోనూ తెలంగాణకు అన్యాయం
- తెలంగాణలో మేం ప్రజల దశాబ్దాల కష్టాలు తీర్చాం
- రాష్ట్ర దశను మార్చి తరగని ఆస్తులు సృష్టించాం :
- కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కేటీఆర్ లేఖ



తరంగాలు-హైదరాబాద్

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ల రుణాల మాఫీ కోసమే అప్పులు చేస్తున్నట్టుగా ఉందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు, మాజీ మంత్రి కే.తారకరామారావు ఆరోపించారు. ప్రతి బడ్జెట్‌లోనూ తెలంగాణకు అన్యాయం చేస్తున్న తీరును ఎత్తిచూపారు. తెలంగాణలో పదేండ్ల కాలంలో ప్రజల దశాబ్దాలుగా కష్టాలు తీర్చామనీ, అప్పులు చేసినప్పటికీ తెలంగాణకు తరగని ఆస్తులను సృష్టించామని వివరించారు. తెలంగాణకు కేంద్ర బడ్జెట్‌లో నిధుల కేటాయింపులను పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మేరక ఆదివారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలాసీతారామన్‌కు లేఖ రాశారు. దేశచరిత్రలోనే అత్యధికంగా -మిగతా 2 లో

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI . TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# ఏసీ గదుల్లోంచి బయటకు రండి

(మొదటి తరువాయి)

ప్రాపకం కోసం నేతలు ఏం చెప్తే, దానికి తలాడించే పరిస్థితుల్లో మార్పు రావాలి. రిటైర్డ్ అయిన సీనియర్ ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు ఆ దిశగా కొత్తగా వచ్చేవారికి దిశానిర్దేశం చేయాలి. దానికోసం ప్రభుత్వ ఆధ్వర్యంలోనే సెమినార్లు, చర్చాగోష్టులు నిర్వహించాలి" అని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి చెప్పారు. ఐఏఎస్ రిటైర్డ్ సీనియర్ అధికారి ఎమ్ గోపాలకృష్ణనాయుడు తన 60 ఏండ్ల అనుభవాలను అక్షరబద్ధం చేస్తూ 'లైఫ్ ఆఫ్ ఏ కర్మయోగి' పేరుతో పుస్తకాన్ని రచించారు. హైదరాబాద్ బేగంపేటలోని ఐఏఎస్ ఆఫీసర్స్ ఇనిస్టిట్యూట్‌లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి ఈ పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. సివిల్ సర్వెంట్స్ అందరికీ ఈ పుస్తకం ఒక దిక్సూచిగా ఉంటుందని అన్నారు. ఆనాటి తొలి ప్రధాని నెహ్రూ నుంచి ఈనాటి వరకు దేశంలో వేగంగా జరిగిన మార్పులకు గోపాలకృష్ణనాయుడు ప్రత్యక్ష సాక్షి అని చెప్పారు. ఐఏఎస్‌లు అనగానే ఎస్ఆర్ శంకరన్, టీఎన్ శేషన్, మన్మోహన్‌సింగ్ వంటి నిబద్ధత కలిగిన ఉద్ధండులు గుర్తొస్తారని అన్నారు. వారు తమకు అప్పగించిన బాధ్యతల్ని సక్రమంగా నిర్వర్తించి, ప్రజల హృదయాల్లో స్థానాన్ని పదిలం చేసుకున్నారని కొనియాడారు. అలాంటివారి అనుభవాల నుంచి నేటి సివిల్ సర్వెంట్స్



ఎంతో నేర్చుకోవాల్సి ఉందన్నారు. గతంలో రాజకీయ నాయకులు అంశాలను ప్రస్తావిస్తే దానిలోని లోతుపాతులు, లాభనష్టాలను ఐఏఎస్‌లు వివరించేవారనీ, కానీ ఈ రోజుల్లో ఎందుకో అది తగ్గిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయ నిర్ణయాలపై నాయకులకు అధికారులు విశ్లేషణ చేసి చెప్పాలని అభిప్రాయపడ్డారు. గతంలో ఐఏఎస్ అధికారులు నిత్యం ప్రజల్లో ఉండేవారనీ, రాజకీయ నాయకుల కంటే ప్రజలు అధికారులనే ఎక్కువగా గుర్తుంచుకునేవారని చెప్పారు. కానీ ఇప్పుడు కలెక్టర్లు ఏసీ రూముల్లోంచే బయటకు వెళ్లడం లేదనీ, వారి ఆలోచనలు, విధానాల్లో మార్పు రావాలని కోరారు. నిబద్ధత కలిగిన అధికారులకు తప్పకుండా గుర్తింపు ఉంటుందనీ, పేదలకు సాయం చేయాలనే ఆలోచన అధికారులకు ఉండాలని చెప్పారు. ఆ దిశగా రాష్ట్రంలోని అధికారులు పాలనపై దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధ్యక్షత వహించారు. ఆర్థిక శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, పుస్తక రచయిత ఎమ్ గోపాలకృష్ణనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు ఖాయం

(మొదటి తరువాయి)

హనుమకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. 14 నెలల కాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై అన్ని వర్గాల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుండటంతో ప్రజల దృష్టి మళ్లించేందుకే ప్రధాని మోదీ, కేంద్ర ప్రభుత్వంపై సీఎం రేవంత్ విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశంలో ఏ సీఎం కూడా ప్రతివారం ఢిల్లీ చుట్టూ తిరుగలేదని ఎద్దేవా చేశారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై బీజేపీ పోరాటాలు చేస్తుందని చెప్పారు. రాష్ట్రంలో కుల గణన సర్వేను ఏ ఒక్క బీసీ సంఘం అంగీకరించడం లేదన్నారు. బీసీ రిజర్వేషన్లకు బీజేపీ మద్దతు ఇస్తుందని, బీసీ సంఘాలు సమర్థిస్తే కుల గణనను కేంద్రం ఆమోదించేలా చేస్తామని హామీ ఇచ్చారు. వంద రోజుల్లో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకు ఒక్క కొత్త ఉద్యోగాన్ని కూడా భర్తీ చేయలేదని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ల ద్వారా వచ్చిన ఉద్యోగాలను మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వం భర్తీ చేసిందని చెప్పారు. త్వరలోనే బీజేపీ కొత్త అధ్యక్షుడి నియమాకం జరుగుతుందని తెలిపారు

# కార్పొరేట్ల రుణ మాఫీ కోసమే కేంద్రం అప్పులు

(మొదటి తరువాయి)

అప్పులు చేసిన బీజేపీ పాలకులు తమపై అబాండాలు మోపడం దుర్మార్గమని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిననాటి నుంచి 14 మంది ప్రధానులు 65 ఏండ్లలో 56 లక్షల కోట్ల అప్పులు చేస్తే..పదేండ్లలో మోడీ సర్కారు రూ.125 లక్షల కోట్ల అప్పు చేసిందని విమర్శించారు. ఆ అప్పులతో ఏంచేశారనేది ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పదేండ్ల పాలన తరువాత కూడా తెలంగాణను మిగులు బడ్జెట్ రాష్ట్రంగానే కాంగ్రెస్‌కు అప్పజెప్పామని కేటీఆర్ తేల్చిచెప్పారు. అసలు అప్పులను, మిగులు బడ్జెట్‌తో ముడిపెట్టడం సమంజసం కాదని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన అప్పుతో దశాబ్దాలపాటు ఈ నేలను పట్టి పీడించిన తాగు, సాగునీటి కష్టాలను శాశ్వతంగా నిర్మూలించే ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను నిర్మించామని వివరించారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను వెన్నాడిన విద్యుత్ సమస్యను పారదోలేందుకు భారీ ప్లాంట్ల నిర్మాణానికి, మరోవైపు రాష్ట్రంలో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు ఈ నిధులను ఉపయోగించిన విషయం తెలంగాణ సమాజానికి తెలుసని తెలిపారు. ఎఫ్ఆర్‌బీఎం పరిమితికి లోబడి చేసిన అప్పును తప్పుగా చూపించే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించారు. అటు కేంద్ర బడ్జెట్‌లోనూ, ఇటు రైల్వే కేటాయింపుల్లో



మోడీ సర్కారు తెలంగాణపై వివక్ష చూపిందని విమర్శించారు. అధికారంలోకి రాగానే తెలంగాణలోని ఏడుమండలాలను, లోయర్ సీలేరు విద్యుత్ ప్రాజెక్టును లాక్కొని కొత్తగా ఏర్పడిన రాష్ట్రం గొంతుకోసిన విషయాన్ని తెలంగాణ సమాజం మరిచిపోలేదని గుర్తుచేశారు. విభజన హక్కులను నెరవేర్చాలని అడిగితే కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్ తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా మాట్లాడటం దారుణమని విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో పసుపు బోర్డుకు ఒక్క పైసా కూడా కేటాయించకుండా మాటలకే పరిమితం కావడమేంటని ప్రశ్నించారు. ఐటీఐఆర్ ప్రాజెక్టును పునరుద్ధరించాలని పదేండ్లలో పదులసార్లు మొరపెట్టుకున్నా కేంద్రం వినిపించుకోలేదని ఎత్తిచూపారు. పార్లమెంట్ సాక్షిగా ఇచ్చిన హామీలను విస్మరించడం మోసంకాదా? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం సొంత ఖర్చులతో చేపట్టిన మిషన్ భగీరథ ద్వారా వంద శాతం ఇండ్లకు తాగునీళ్లు ఇచ్చిన రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దితే, జల్ జీవన్ మిషన్ కింద 38 లక్షల నల్లా కనెక్షన్లు ఇచ్చామని కేంద్రం తన ఖాతాలో వేసుకోవడం దుర్మార్గమని విమర్శించారు. ఆదిలాబాద్ జిల్లాలో మూతపడ్డ సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాను తెరిపించి యువతకు ఉపాధి కల్పించాలని పదేపదే విజ్ఞప్తిచేసినా కేంద్రం వినిపించుకోకపోవడం ఆ ప్రాంత ప్రజలపట్ల బీజేపీకి ఉన్న నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని తెలిపారు. బీజేపీ నుంచి ఎనిమిది మంది ఎంపీలను గెలిపించినా ఎనిమిది పైసలు కూడా తీసుకురాలేని అసమర్థతను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు.

# భూభారతి జిందాతిలిస్మాత్ లాంటిది

(మొదటి తరువాయి)

పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి వల్ల రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. కేసీఆర్ రాష్ట్ర ప్రజలను మోసం చేసినట్టే రెవెన్యూ ఉద్యోగులను కూడా మోసం చేశారని తెలిపారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారనీ, ఖజానా అంతా ఖాళీ చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. రెవెన్యూ ఉద్యోగుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతగా ఉందని చెప్పారు. భూ సమస్యలన్నీ భూ భారతితోనే పరిష్కారమవుతాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతన్నారు. కార్యక్రమంలో




తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ చైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం అధ్యక్షులు లచ్చిరెడ్డి, తెలంగాణ రెవెన్యూ ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు డాక్టర్ కొనగాల మహేష్, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర అధ్యక్షులు బాణాల రామ్‌రెడ్డి, తెలంగాణ తాహసీల్దార్ల అసోసియేషన్ రాష్ట్ర మహిళా అధ్యక్షులు రాధ, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పాక రమేష్, టీజీఆర్ఎస్ఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రే బిక్షం తదితరులు పాల్గొన్నారు

# 20న ఢిల్లీ సీఎం ఖరారు...?

(మొదటి తరువాయి)

పార్టీ వర్గాలు తెలిపాయి.

శాసనసభా పక్ష నాయకుడిని ఎన్నుకోవచ్చు

ఢిల్లీలోని బీజేపీ ఎమ్మెల్యేలు, ఏడుగురు ఎంపీలు ఈ సమావేశంలో శాసనసభా పక్ష నాయకుడిని ఎన్నుకునే అవకాశం ఉంది. సమావేశ అనంతరం బీజేపీ శాసనసభా పక్ష నాయకుడు, పార్టీ నాయకులతో కలిసి లెఫ్టినెంట్ గవర్నర్‌ను కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటానికి మెజార్టీ సభ్యుల సంతకాలతో కూడిన పత్రాన్ని సమర్పించనున్నట్టు పేర్కొంటున్నారు.

**ఈ పేర్లపై ఊహాగానాలు**

తమ ఎన్నికల వ్యూహంలో భాగంగా ముఖ్యమంత్రి అభ్యర్థిని బీజేపీ ప్రకటించలేదు. ప్రధాని మోడీ విదేశీ పర్యటన నుంచి తిరిగి వచ్చేశారు.సీఎం రేసులో ఎమ్మెల్యేలు విజేంద్ర గుప్తా, ప్రవేశ్ వర్మ, రేఖ గుప్తా, సతీష్ ఉపాధ్యారు, ఆశిష్ సూద్, పవన్ శర్మ, అజరు మహావర్ తదితరుల పేర్లు తెరపైకి వచ్చాయి. ముఖ్యమంత్రి, సహాయక మంత్రుల ఎంపికలో బీజేపీ తుది నిర్ణయం తీసుకుంటుందని కమలం పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

**ఎంపీలకూ ఛాన్స్**

పార్టీలోనే మింగుడుపడని విధంగా బీజేపీ హైకమాండ్ నిర్ణయాలు ఉంటాయని ప్రచారం. ఫలానా వారు సీఎం అనుకుంటే..మధ్యలో మరోకరి తెరపైకి తెస్తున్న ఘటనలు చాలానే ఉన్నాయి. అయితే ఏ ఎంపీనైనా ముఖ్యమంత్రిని చేయగలదనే సంకేతాలిస్తున్నారు.. ఈ విషయంలో కేంద్ర సహాయ మంత్రి హర్ష్ మల్హోత్రా, బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు , ఈశాన్య ఢిల్లీ ప్రాంతానికి చెందిన ఎంపీ మనోజ్ తివారీ, న్యూఢిల్లీ ఎంపీ బన్సూరి స్వరాజ్ పేర్లూ వినిపిస్తున్నాయి.ఢిల్లీ అసెంబ్లీ పదవీకాలం ఫిబ్రవరి 23తో ముగియ నుంది, కాబట్టి ప్రమాణ స్వీకార కార్యక్రమం అంతకు ముందే జరిగే అవకాశం ఉంది.

# 'భూమిపైనే అత్యంత తెలివైన ఎఐ గ్రోక్ 3

(మొదటి తరువాయి)

ప్రకటించారు. భూమిపైన అత్యంత తెలివైన ఎఐ సాధనంగా దీన్ని ఆయన అభివర్ణించారు. భారత కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 9 గంటల 30 నిముషాలకు ఈ కొత్త మోడల్ అందుబాటులోకి రానుందని తెలిపారు. ఇప్పటికే గ్రోక్ చాట్‌బాట్ సేవలు విస్తతంగా ప్రాచుర్యం పొందాయి. చాట్ జిపిటికి పోటీగా మార్కెట్లోకి వచ్చిన గ్రోక్, మెరుగైన ఫీచర్లతో వినియోగదారులను ఆకట్టుకుంది. తాజాగా 'ఎక్స్' వేదికగా గ్రోక్ 3 విడుదల కానున్నట్లు మస్క్ ప్రకటించారు. అయితే.. దీని సామర్థ్యాలకు సంబంధించిన పూర్తి వివరాలను మాత్రం వెల్లడించలేదు. టెక్ నిపుణుల అభిప్రాయానుసారం%‌ఐ% ఈ కొత్త మోడల్ టెక్స్ట్-టు-వీడియో వంటి అధునాతన ఫీచర్లను కలిగి ఉండే అవకాశముంది. ఈ అప్‌గ్రేడ్‌తో, గ్రోక్ 3 ఓపెన్‌ఏఐ తీసుకొచ్చిన జిపిటి-4, గూగుల్ జెమిని వంటి ఏఐ మోడళ్లకు ప్రధాన పోటీదారుగా నిలవనుంది. ప్రస్తుతం కత్రిమ మేధ విభాగంలో పోటీ తీవ్రంగా పెరిగింది. ఓవైపు ఓపెన్‌ఏఐ తన చాట్‌జీపీటీ మోడళ్లను నిరంతరం అభివద్ధి చేస్తుండగా, గూగుల్ జెమినీని మరింత మెరుగుపరుస్తోంది. మెటా తన ఎల్‌ఎల్‌ఎఎంఎ సిరీస్‌ను విస్తరిస్తోంది. ఈ నేపథ్యంలో, ఎలాన్ మస్క్ గ్రోక్ 3ను ప్రవేశపెట్టడం టెక్ ప్రపంచంలో కీలక పరిణామంగా నిలిచింది.

# వలసదారులకు తొలగని కష్టాలు

(మొదటి తరువాయి)

కూడిన రెండో విమానం శనివారం రాత్రి అమృత్‌సర్‌కు చేరుకున్న సంగతి తెలిసిందే. ఇందులో హౌషియార్‌పూర్ జిల్లా కురలా కలాన్‌కు చెందిన దిల్జిత్ సింగ్ అనే వ్యక్తి.. అమెరికా ప్రయాణం గురించి మీడియాతో మాట్లాడాడు. తిరిగి వచ్చే సమయంలో అమెరికా అధికారులు వ్యవహరించిన తీరును వివరించాడు. కాళ్లకు చైన్లు, చేతులకు సంకెళ్లు వేశారని తెలిపారు. విమానం అమృత్‌సర్‌లో ల్యాండ్ అయ్యే ముందు సంకెళ్లను తొలగించారని అని దిల్జిత్ సింగ్ పేర్కొన్నారు. మహిళలకు మాత్రం సంకెళ్లు వేయలేదని తెలిపారు. ఈ నెల 5న మొదటిగా వచ్చిన విమానంలోనూ 104 మంది వలస దారులకు చేతికి సంకెళు గొలుసులతో బంధించి తీసుకొచ్చారు. దీనిపై తీవ్ర స్థాయిలో విమర్శలు వచ్చినా అమెరికా వెనక్కి తగ్గలేదు. అమెరికా నుంచి శనివారం వచ్చిన సి-17విమానంలో 116మంది వలసదారుల్లో 65మంది పంజాబ్‌కు చెందినవారు, 33మంది హర్యానాకు చెందినవారు, ఎనిమిది మంది గుజరాత్‌కు చెందినవారు, ఉత్తరప్రదేశ్, గోవా, మహారాష్ట్ర, రాజస్థాన్‌కు చెందిన ఇద్దరు చొప్పున, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్‌కు చెందిన వారు ఒక్కొక్కరు ఉన్నారని అధికారులు తెలిపారు. పంజాబ్‌కు చెందిన వారిని ఇమ్మిగ్రేషన్, నేపథ్య తనిఖీల తర్వాత పోలీసు వాహనాల్లో వారి ఇళ్లకు తరలించారు. హర్యానా ప్రభుత్వం తమ రాష్ట్రం చెందిన వారికి రవాణా ఏర్పాట్లు కూడా చేసింది.

# రాజీవ్‌గాంధీ హిందువే కాదు

(మొదటి తరువాయి)



హిందువు అయినందున ఆయన కుమారుడు రాహుల్‌గాంధీ కూడా హిందువేనని కాంగ్రెస్ నేతలు చెప్పడం విడ్డూరమన్నారు. రాజీవ్‌గాంధీ తండ్రి ఫిరోజ్ జహంగీర్‌ఖాన్ పార్శీ, ఆయన మతమే రాజీవ్‌గాంధీకి వర్తించినప్పుడు హిందువు ఎలా అవుతారని ప్రశ్నించారు. బీసీ కులగణన పేరుతో హిందువులకు అన్యాయం జరుగుతున్నదని తెలిపారు. 10% ముస్లింలకు కేటాయించి, 42% బీసీలకు రిజర్వేషన్లు ఎట్లా ఇస్తారో చెప్పాలని నిలదీశారు. బీసీ జాబితా లో నుంచి ముస్లింలను తీసేసి కేంద్రానికి పంపిస్తే ఆమోదం పొందేలా చేస్తామన్నారు.

# సంపాదకీయం

## నేతలు... నేల విడిచి సాములు!

ప్రజలు అత్యాశకు పోయి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెచ్చుకొని ఇప్పుడు గోసపడుతున్నారు'... అని తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలందరూ తన పాలనకోసం చూస్తున్నారని కూడా ఆయన చెప్పుకొన్నారు. 'బటన్లు నొక్కడం ద్వారా ప్రజలకు డబ్బు పంచాను. అయినా నన్ను ఎందుకు ఓడించారో అర్థం కావడంలేదు. ఈవీఎంల ద్వారా ఏదో గోల్‌మాల్ చేసి ఉంటారు' అని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ఫలితాల అనంతరం ఎనిమిది నెలల క్రితం వ్యాఖ్యానించారు. "ప్రజలకు ఏం తక్కువ చేశాను. అయినా మరీ 23 సీట్లు ఇవ్వడం ఏమిటి? ఈవీఎంలను మేనేజ్ చేసి ఉంటారు" అని ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 2019లో ఓటమి అనంతరం వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలను బట్టి అధికారంలో ఉన్నప్పుడు తాము ఏ తప్పూ చేయలేదని, ప్రజలే తమను ఓడించి తప్పు చేశారని ప్రాంతీయ పార్టీలకు నాయకత్వం వహిస్తున్న ఈ ముగ్గురు నాయకులూ అభిప్రాయపడ్డారని అర్థమవుతోంది. ఇది కచ్చితంగా ఆత్మవంచనే అవుతుంది. ప్రభుత్వాలు మారాయంటే అందుకు కారణం ఉండకుండా ఉండదు. అధికారంలోకి వచ్చినవారు, ముఖ్యంగా ప్రాంతీయ పార్టీల అధినేతలు తమ చుట్టూ ఇనుప తెరలను ఏర్పాటు చేసుకొని ప్రజల మనోభావాలను తెలుసుకొనే ప్రయత్నం చేయరు. ఎవరెవరితోనో సర్వేలు చేయించుకొని అంతా బాగుందని తమను తాము మోసం చేసుకుంటుంటారు. ఎన్నికల ఫలితాల తర్వాత ప్రజలే తప్పు చేశారు అన్నట్టుగా వ్యాఖ్యానించడం పరిపాటిగా మారుతోంది. ఎన్నికల్లో ఓటమికి కారణాలేమిటో తెలుసుకొనే ప్రయత్నం ఎందుకు చేయరో తెలియదు. కారణాలు తెలిసినా వాటిని అంగీకరించడానికి సిద్ధపడకపోవడం వింతగానూ ఉంటుంది. 'వ్యూహాత్మక' తప్పిదాలు 2019లో చంద్రబాబు ఓడిపోవడానికి కానీ... ఆ తర్వాత కేసీఆర్, జగన్మోహన్‌రెడ్డి ఓటమికిగానీ స్పష్టమైన కారణాలు ఉన్నాయి. ఆ కారణాలు ప్రజలకు తెలుసు. 2019కి ముందు అధికారంలో ఉండిన చంద్రబాబు నేల విడిచి సాము చేశారు. తన ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారాన్ని పట్టించుకోలేదు. రాజకీయాన్ని విస్మరించి ఎన్నికల మేనేజ్‌మెంట్‌లో ఘోరంగా విఫలమయ్యారు. ఈ విషయాలను తెలుగుదేశం నాయకులు అప్పట్లో బాహాటంగానే చెప్పేవారు. అయినా వాటిని అంగీకరించడానికి అప్పట్లో చంద్రబాబు సిద్ధపడలేదు. కేసీఆర్ విషయంలో కూడా ఓటమికి కారణాలు స్పష్టంగా ఉన్నాయి. అధికారం మత్తు తలకెక్కి ఆయన ప్రజలకు దూరమయ్యారు. ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతను మూటగట్టుకున్న ఎమ్మెల్యేలను సైతం మార్చకుండా ఎన్నికల్లో వారికే మళ్లీ టికెట్లు ఇచ్చారు. కేసీఆర్ అండ్ కోకు అహం తలకెక్కిందనే అభిప్రాయానికి ప్రజలు వచ్చారు. ఫలితంగా తెలంగాణ ఉద్యమ సమయంలో నెత్తిన పెట్టుకున్న ప్రజలే ఆయనను నేలకేసి కొట్టారు. అంతేగానీ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నచ్చి, అత్యాశకు పోయి కేసీఆర్‌ను ఓడించలేదు. ఇక జగన్మోహన్‌రెడ్డి విషయం అందరికీ తెలిసిందే. బటన్లు నొక్కి డబ్బులు పంచితే చాలు%-% తాను ఏమి చేసినా ప్రజలు పట్టించుకోరని జగన్‌రెడ్డి భావించారు. ప్రభుత్వంలో అరాచకం ప్రబలి ప్రజలు ఉక్కపోతకు గురయ్యారు. ప్రజల బాగోగులను విస్మరించి కక్ష సాధింపులకు ప్రాధాన్యతను ఇవ్వడంతో ఎన్నికలలో ఆయనను 11 సీట్లకే ప్రజలు పరిమితం చేశారు. చంద్రబాబు మరికొన్ని జాగ్రత్తలు తీసుకొని ఉండివుంటే జగన్‌రెడ్డికి ఐదారు సీట్లకు మించి వచ్చివుండేవి కావు. ప్రజల్లో తమ పట్ల వ్యతిరేకత ఏర్పడిన విషయాన్ని ప్రాంతీయ పార్టీల అధినేతలు ఎందుకు తెలుసుకోరో అర్థం కాదు. ఎన్నికల వ్యూహకర్తలను నియమించుకొని వందల కోట్లు తగలేసే బదులు పార్టీ కార్యకర్తల మనోభావాలు తెలుసుకొనే ప్రయత్నం చేస్తే తాము ఎక్కడ ఉన్నామో తెలిసి పోతుంది. సదరు వ్యూహకర్తలే తమను అధికారంలోకి తీసుకొస్తారని గుడ్డిగా నమ్ముతారు. 2019లో ఐ%-%ప్యాక్‌ను నమ్ముకున్న జగన్‌రెడ్డి 2024లో కూడా ఐ%-%ప్యాక్‌నే నమ్ముకొని మునిగిపోయారు. ఐ%-%ప్యాక్ వంటి సంస్థ తమకు దొరకనందున 2019లో ఓడిపోయామని భావించిన చంద్రబాబు 2024లో రాబిన్ శర్మ అనే ఆయనను నమ్ముకున్నారు.రాబిన్ శర్మ సేవలు అందించి ఉండకపోయినా కూటమి గెలిచేది. ఇక కేసీఆర్ ఎవరెవరితోనో సర్వేలు చేయించుకొని సంతృప్తిపడుతుండేవారు. ఆ సర్వే రిపోర్టులు చూపించి అంతా బాగుందని పార్టీ నాయకుల నోళ్లు మూయించేవారు. కర్ణాటకలో బీజేపీ అధికారం కోల్పోయి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆ రాష్ట్రంతో సంబంధం లేని వాళ్లు కూడా ముందే చెప్పారు. అయినా, సునీల్ కనుగోలు వ్యూహం వల్లే తాము గెలిచామని కాంగ్రెస్ పార్టీ నమ్మింది. అదే నమ్మకంతో తెలంగాణలో కూడా కాంగ్రెస్‌ను విజయతీరాలకు చేర్చే బాధ్యతను ఆ పార్టీ పెద్దలు ఆయనకు అప్పగించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 50 సీట్ల వరకు రావచ్చునని ఆయన లెక్కలు వేసుకున్నారు కానీ, కాంగ్రెస్ పార్టీకి 70 స్థానాల వరకు లభించే అవకాశం ఉందని గుర్తించలేక పోయారు. అభ్యర్థుల ఎంపికలో తప్పులు చేసి ఉండకపోతే కాంగ్రెస్ పార్టీకి 70 స్థానాలు దాటి ఉండేవి. హరియాణా, మహారాష్ట్రలో ఈ సునీల్ కనుగోలు వ్యూహం ఎందుకు పనిచేయలేదో? ఎన్నికల వ్యూహాలు అవసరమేగానీ, అవి మాత్రమే ఎన్నికల్లో విజయాలను తెచ్చిపెట్టవు. ఎన్నికలు ఏవైనా ప్రజలు తప్పు చేయరు. నాయకులే తాము చేసిన తప్పులకు శిక్ష అనుభవిస్తారు. అయితే ఆ విషయం అంగీకరించే ధైర్యం కొరవడి ప్రజలే తప్పు చేశారని ఆత్మవంచన చేసుకుంటూ ఉంటారు. ప్రస్తుత పాలకుల పరిస్థితి.. కేసీఆర్, జగన్మోహన్‌రెడ్డి ఓటమికి కారణాలు తెలిసినవే కనుక చర్విత చరణం అవసరం లేదు. ఇప్పుడు వారి స్థానంలో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు, రేవంత్‌రెడ్డి వ్యవహార శైలి విషయానికి వద్దాం! 2019కి ముందు చంద్రబాబు పాలనలోని వాసనలు ఇప్పుడు కూడా వస్తున్నాయన్నది తెలుగుదేశం పార్టీ కార్యకర్తల అభిప్రాయంగా ఉంది. అప్పట్లో రియల్ టైం గవర్నెన్స్, ఐవీఆర్ఎస్ సర్వే అంటూ ఆయన జపం చేసేవారు. తన పాలన పట్ల 70 శాతానికి పైగా ప్రజలు సంతృప్తితో ఉన్నారని చంద్రబాబు చెప్పుకొనేవారు. ఎన్నికల్లో మాత్రం 60 శాతం ప్రజలు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చారు. హ్యాపీ ఆంధ్రప్రదేశ్, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ అంటూ కబుర్లు చెప్పేవారు. కోటి మంది జనాభా కూడా లేని దేశాలలోని పరిస్థితులను వివరించి ఆంధ్రప్రదేశ్ కూడా అలా ఉండాలని కోరుకునేవారు. దోమల నిర్మూలన అంటూ ఒక పెద్ద కార్యక్రమం నిర్వహించారు. ఇవన్నీ ప్రజలను మెప్పించలేకపోయాయి. తిన్నామా, పడుకున్నామా, లేచామా అని భావించే సమాజంలో ఉండి కూడా 'హ్యాపీ ఇండెక్స్' వంటి వాటి గురించి మాట్లాడితే ప్రజల చెవికెక్కుతుందా? గత అనుభవాలను విస్మరించి ఇప్పుడు మళ్లీ ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అని కలవరిస్తున్నారు. ఏఐ అంటే ఏమిటో 90 శాతం ప్రజలకు తెలియదు. వాటివల్ల కలిగే ప్రయోజనాలేమిటో అంతకంటే తెలియదు. 90 శాతానికి పైగా ప్రజలకు తెలియని అంశాన్ని పదేపదే వల్లెవేయడం వల్ల ప్రయోజనం ఏమిటో ఆయనకే తెలియాలి.

## బ్రూనో సజీవ దహనం
## అతి పెద్ద మానవ తప్పిదం



అది ఫిబ్రవరి 17వ తేదీ. 1600 సంవత్సరం. ఇటలీ లోని రోమ్ నగరం, కాంపోడి ఫియోరి కూడలి. అక్కడికి ఖగోళ సిద్ధాంతకర్త, గణిత శాస్త్రజ్ఞుడు అయిన బ్రూనోను రెక్కలు విరిచి కట్టి తీసుకొచ్చారు. నాలుకకు చుట్టిన తీగ విప్పేసి, చివరిసారి అడిగారు. "తప్పులన్నీ ఒప్పుకో! ప్రాణ భిక్ష పెడతాం!" అన్నారు రోమన్ మత న్యాయస్థానం పెద్దలు. బ్రూనో తల అడ్డంగా తిప్పాడు. తను ఏ తప్పు చేయలేదని నిర్భయంగా చెప్పాడు. శిక్ష అనుభవించడానికి సిద్ధం అన్నట్లుగా నిలబడ్డాడు. 'నేను చెప్పిన నిజాలు తరతరాలుగా మీలాంటి మూరు?ల్ని తొలుస్తూనే ఉంటాయి' అన్న మనో నిబ్బరం ఆయనది. మత న్యాయస్థానం అధికారులు, రాజ్యాధి నేతలు అందరూ ఆత్రంగా ఎదురు చూశారు. ఆ చివరి క్షణంలోనైనా దాసోహం అంటా డేమోనని ఆశపడ్డారు. కాని, వారి ఆశ నిరాశే అయ్యింది. సత్య స్థాపన కోసం తను ఎలాంటి శిక్షకైనా సిద్ధమేనన్నట్లు, వారివైపు బ్రూనో జాలిగా చూశాడు. 'ఏమిటీ విచిత్రం? గాలీ వెలుతురూ లేని చీకటి గదిలో ఏడేళ్ళు బంధించినా, రోజూ చిత్ర హింసలు పెట్టినా, క్రమం తప్పకుండా మానసికంగా వేధించినా బ్రూనోలో ఏ మాత్రం మార్పు రాలేదేమని మతాధికారులు ఆశ్చర్యపోయారు. వారి పైశాచికత్వానికి వారే భయపడ్డారు. అయితే ఆ పైశాచిక ప్రవృత్తిని బ్రూనోకు అంటగట్టారు. ఇతను మనిషి కాదు, సైతానుగా మారిపోయాడు. సైతాను రక్తం భూమి మీద పడితే అరిష్టం సంభవిస్తుంది-అని తీర్మానించుకున్నారు. మూఢత్వం లోంచి క్రూరత్వంలోకి జారి పోయారు. అప్పటి వరకు మత విశ్వాసకులు భూమి కేంద్రకమని, దాని చుట్టూ సూర్యుడు తిరుగుతున్నాడని విశ్వసించేవారు. అది తప్పని, సూర్యుని చుట్టూ భూమి తిరుగుతోందని బ్రూనో చెప్పాడు. ఈ విషయం అంతకు ముందు నికొలస్ కోపర్నికస్ (1473-1543) చెప్పిందే. దాన్ని బ్రూనో బలపరిచాడు. అంతేకాదు. ఈ భూమి లాంటి "భూములు" (గ్రహాలు) ఇంకా ఉన్నాయన్నాడు. ఈ విశ్వానికి ఆదీ, అంతం ఉన్నాయని మత విశ్వాసకులు బోధిస్తూ ఉంటే, అలాంటివేమీ లేవన్నాడు బ్రూనో. మొత్తానికి సూర్య కేంద్రక సిద్ధాంతాన్ని ప్రచారం చేయడం, క్రైస్తవ సన్యాసి అయి ఉండి క్రీస్తుకు, బైబిల్‌కు వ్యతిరేకంగా ప్రశ్నలు గుప్పించడం, విమర్శించడం నాటి రోమన్ మత న్యాయస్థానం వారికి ఆగ్రహం తెప్పించింది. మానవీయ విలువల్ని మంటగలుపుతూ నాటి మత పెద్దలు బ్రూనోకు శిక్ష విధించారు. మనిషి, మనిషిని మనిషిగా గుర్తించక పోవడం చరిత్రలో అతి దారుణంగా నమోదైంది.

బ్రూనో (1548-17 ఫిబ్రవరి 1600) ఫిలిప్పో బ్రూనోగా ఇటలీ, నాప్లస్ రాజ్యం, నోలాలో పుట్టాడు. కవిగా, తత్వవేత్తగా, గణిత శాస్త్రజ్ఞుడిగా పేరు సంపాదించుకున్నా, ఖగోళ సిద్ధాంతకర్తగా ప్రపంచ ప్రఖ్యాతుడయ్యాడు. ఆధునిక వైజ్ఞానిక పరికరాలు లేని రోజుల్లో, టెలిస్కోపులు, అబ్జర్వేటరీలు లేని రోజుల్లో కొన్ని వైజ్ఞానిక విషయాలు కచ్చితంగా చెప్పగలిగాడంటే ఆయన ఎంతటి మేధావో మనం అంచనా వేసుకోవాలి. చుక్కలు చాలా దూరంలో ఉన్న సూర్యుళ్ళు అని మొదట చెప్పిన వాడాయన. తరువాత కాలంలో ఆయన చెప్పిన అంశాల్ని ఆధునిక పరిశోధనలు ధృవీకరించాయి. స్వయం ప్రకాశితాలు, వేడినిచ్చే కొన్ని 'సూర్యుళ్ళు' నిశ్చలంగా ఉన్నాయని, వాటి చుట్టు తిరిగే వాటినే 'భూముల'ంటున్నామని, అవి వెలుగునూ, వేడిని సూర్యుల నుండి స్వీకరిస్తున్నాయని బ్రూనో ప్రకటించాడు.

వైజ్ఞానికంగా ప్రపంచం ఏమీ సాధించని రోజుల్లోనే బ్రూనో లాంటి వాళ్ళు గట్టిగా నిలబడి మూఢనమ్మకాల్ని నిరసించారు. ప్రాణ త్యాగానికి సిద్ధమయ్యారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు మత పెద్దలు పెద్ద ఎత్తున ప్రచారాలు చేస్తూ అబద్ధాలను నిజాలుగా భ్రమింపచేస్తున్నారు. జనాన్ని మూఢత్వంలో ముంచి ఉంచుతున్నారు. బ్రూనో వారసుల అవసరం ఈ నాడు కూడా ఉంది. ఇప్పటికీ భూమినే కేంద్రంగా తీసుకుని, లెక్కలు కడుతున్న అజ్ఞాన పండితుల్ని జనం తిరస్కరించాల్సిన సమయం ఆసన్నమైంది. మనమిప్పుడు ఆస్ట్రాలజీ కాదు, ఆస్ట్రానమీ తెలుసుకోవాలి! బ్రూనో జ్ఞాపకార్థం పదిహేడు ఫిబ్రవరి సత్యాన్వేషణ దినంగా పరిగణిస్తున్నాం!

## మట్టి మనుషులపై
## జాలి చూపని కేంద్రం



దేశమంటే మట్టి కాదోయ్-దేశమంటే మనుషులోయ్' అన్న గురజాడ అప్పారావు మాటలను 2025-26 వార్షిక బడ్జెట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఉటంకించారు. కానీ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి (ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఎస్) చేసిన బడ్జెట్ కేటాయింపులను చూసినట్లయితే%ౌ%బిజెపి నేతృత్వం లోని కేంద్ర ప్రభుత్వం మట్టి పని చేసుకొని బతికే వారిని మనుషులుగా చూడడంలేదని చెబుతు న్నాయి. 2020-21 నుంచి 2025-26 వార్షిక బడ్జెట్ వరకూ చూసినట్లయితే ఉపాధి హామీ కేటాయింపులు తగ్గుతూ వస్తున్నాయి. కూలి పనులు చేసుకొని బతుకుతున్న పేదలకు పట్టెడు మెతుకులు దొరకని పరిస్థితిని మోడీ ప్రభుత్వం సృష్టిస్తోంది. మరోవైపు చెల్లింపులో ఆధార్‌కు అనుసంధానం చేసి కూలీల సంఖ్యను తగ్గించి గ్రామీణ ప్రజల జీవనోపాధిని దెబ్బ తీస్తోంది. ఉపాధి హామీని నీరుగార్చేందుకు రకరకాల ఎత్తులు వేస్తోంది. బడ్జెట్ కేటాయింపులు తగ్గించేందుకు కొత్త కొత్త పద్ధతులు అమలు చేస్తోంది. ఇంటర్నెట్ సౌకర్యం సరిగా లేని గ్రామీణ ప్రాంతాల్లో ఆన్‌లైన్ హాజరు విధానం ముందుకు తెచ్చింది. కూలి డబ్బుల చెల్లింపులో ఆధార్ ఆధారిత చెల్లింపు విధానం (ఎ.బి.పి.ఎస్) ప్రవేశ పెట్టింది. నకిలీ, తప్పుడు జాబ్‌కార్డులు, వలసలు వెళ్లడం, పట్టణ పరిధిలోకి వచ్చిన గ్రామాల కూలీల జాబ్‌కార్డులు రద్దు చేయడం వంటి పలు కారణాలు, సాకులు చూపి కూలీల సంఖ్యను తగ్గించి గ్రామీణ ప్రజల జీవనోపాధిని దెబ్బ తీస్తోంది. మరోవైపు బడ్జెట్‌లో ఉపాధి పనులకు కోత పెట్టడంతో%ౌ%ఆ ప్రయోజనం పొందుతున్న వ్యవసాయ కూలీలు బతకడానికి వలసలు పోవాల్సిన పరిస్థితి కల్పిస్తోంది. 2022-23, 2023-24లో కోటి 55 లక్షల మంది వ్యవసాయ కూలీల పేర్లను తొలగించినట్లు కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయమంత్రి కమలేశ్ పాశ్వాన్ ఈ ఫిబ్రవరి 4న లోక్‌సభలో వెల్లడించారు. 2022-23లో 86,17,887 మంది, 2023-24లో 68,86,532 మంది కూలీల పేర్లను తొలగించినట్లు ఓ ఎంపీ అడిగిన ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు. వికసిత్ భారత్‌లో వ్యవసాయ కూలీలకు స్థానం, భద్రత లేని విషయం కనబడుతోంది. బిజెపి పాలిత రాష్ట్రాలు గుజరాత్‌లో 4,60,262 మంది పేర్లను, మధ్యప్రదేశ్‌లో 24,17,846, ఒడిశాలో 11,30,926, ఉత్తరప్రదేశ్‌లో 22,55,231 రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో 8,69,739 మంది పేర్లు, కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్య పార్టీల పాలిత రాష్ట్రాలు బీహార్‌లో 16,41,457 మంది, ఆంధ్రప్రదేశ్‌లో 8,46,597 మంది పేర్లను, జాబ్‌కార్డులను తొలగించాయి. కేంద్ర ప్రభుత్వ నిబంధనలు కఠినంగా వున్నప్పటికీ%ౌ%అమల్లో లోపాలు జరగకుండా సిపిఎం నాయకత్వంలోని వామపక్ష ప్రభుత్వం అప్రమత్తం కావడంతో%ౌ%కేరళలో 66,198 మంది మాత్రమే ప్రభావిత మయ్యారు. ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించాలన్న నిర్దేశిత నిబంధనలను సవరించి, ఏడాదికి 200 రోజులకు తక్కువ కాకుండా పనిదినాలు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం వంటివి డిమాండ్ చేస్తున్నాయి.

కూలీలకు పని దినాలు, వేతనాలు పెంచడానికి బడ్జెట్ నిధుల కేటాయింపులు పెంచకుండా కేంద్రం కోత పెడుతోంది. 2020-21లో రూ.1,11,170 కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం క్రమంగా ఆ ఖర్చులు ఏటా తగ్గించుకుంటూ వస్తోంది (పట్టిక). 2025-26 బడ్జెట్లో రూ.86 వేల కోట్లు కేటాయించింది. గ్రామ స్థాయిలో ఎటువంటి విచారణ చేయకుండా కూలీల పేర్లు తొలగించడాన్ని తన పరిశీలనలో గుర్తించినట్లు లిబ్ టెక్ ఇండియా పరిశోధకులు చక్రధర్ తెలిపారు. శాస్త్రీయత లేకుండా, అన్యాయంగా తొలగించిన కూలీలకు జాబ్‌కార్డులు మంజూరు చేయాలని లిబ్ టెక్ సూచించింది. ఉపాధి పనులు చేసిన కూలీలకు సకాలంలో కూలి చెల్లించడంలేదు. నిబంధనల ప్రకారం పని చేసిన 15 రోజుల్లో కూలీల బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం డబ్బులు జమ చేయడంలేదు. 2025 జనవరి 27 నాటికి కూలీలకు మోడీ ప్రభుత్వం రూ.6,433.95 కోట్లు బకాయి వుంది.

# కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుకై ఫిబ్రవరి 20న ఛలో హైదరాబాద్ కార్యక్రమం జయప్రదం చేయండి







-ఏ ఐ కే ఎం ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్


**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 16(తరంగాలు):** గడిచిన అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ఆపసోపాలు పడుతుందని అఖిల భారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బేజాడి కుమార్ ఎద్దేవ చేశారు. యాదగిరిగుట్ట మండలం ధర్మారెడ్డిగూడెం, బహుపేట గ్రామాలలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 20 న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే మహాధర్నా పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ,ప్రజలకు ప్రధానంగా ఉపయోగపడే రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు నెలకు 25 వందలు,వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేలు, ఆటో కార్మికులకు 12వేల రూపాయలు తదితర గ్యారెంటీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని, ఏడవ గారెంటీగా ప్రజాస్వామ్య తెలంగాణ నిర్మిస్తానని చెప్పిన రేవంత్ ఎన్కౌంటర్లతో పాలన ప్రారంభించారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం తను ఇచ్చిన ఆరు గారెంటీలను వెంటనే అమలు చేయాలని కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు చిరబోయిన రాజయ్య ,భారత కార్మిక సంఘాల జిల్లా నాయకులు పంజాల మురళి ,భూష శ్రీశైలం, పి వై ఎల్ డివిజన్ అధ్యక్షులు పాకాల నరేష్, మండల నాయకులు మేకల వెంకటేష్, కుండె బీరయ్య, ఆసర్ల స్వామి, అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా నాయకులు చిరబోయిన కొమురయ్య, బుడిగే లక్ష్మయ్య, తలారి వెంకటేష్, జోగు శీను, బుడిగె ఐలయ్య, చీక నరేష్, పి డి ఎస్ యు జిల్లా నాయకులు ఆర్. ఉదయ్, శివరాత్రి మహేందర్, జిట్ట బోయిన నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్మీనరసింహ పెయింటింగ్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం



**గణపురం, ఫిబ్రవరి 16 (తరంగాలు):** లక్ష్మీనరసింహస్వామి పెయింటింగ్ యూనియన్ మాజీ కోశాధికారి ఎస్ కే రబ్బాని ఇటీవల అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఆరోగ్య పరిస్థితి మెరుగవడంతో గణపురం లోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా తనతో కలిసి పని చేసిన యూనియన్ సభ్యులు తమ వంతు సాయంగా ఎస్.కె రబ్బాని కి లక్ష్మి నరసింహ పెయింటింగ్ యూనియన్ సభ్యులు రూ 10 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే గండ్ర



**గణపురం, ఫిబ్రవరి 16 (తరంగాలు):** గణపురం మండల కేంద్రంలోని రౌతు స్వర్ణలతాదేవి కిషోర్ దంపతుల కుమార్తె వైష్ణవి దేవిని నూతన వస్త్రాలంకరణ సందర్భంగా ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఆర్ బి న్యూస్ వ్యవస్థాపకులు రమేష్, కాంగ్రెస్ నాయకులు రేపాక రాజేందర్, రావి నరసింహారెడ్డి, ఎండి చోటి మియా, విడిదినేని అశోక్, కట్కూరి శ్రీనివాస్, బోనాల రాజమౌళి, మోటపోతుల శివ శంకర్ గౌడ్, వడ్లకొండ నారాయణ గౌడ్, సుంకరి సుధాకర్ రెడ్డి, పోశాల మహేష్ ఓదాకర్, తదితరులున్నారు.

## ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని బిజెపి ప్రచారం





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 16(తరంగాలు):** నల్లగొండ, ఖమ్మం , వరంగల్ ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సరోత్తం రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి బారి మెజారిటీతో గెలిపించాలని హైదరాబాదులో నివాసం ఉంటున్న ఉపాధ్యాయ ఓటర్లను కోరిన బిజెపి నాయకులు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమ నర్సయ్య గుప్తా , భువనగిరి పార్లమెంట్ నాయకులు తుమ్మల మురళీధర్ రెడ్డి, బిజెపి మోత్కూర్ మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి రాధారపు మల్లేశం,దత్తప్పగూడెం బూత్ అధ్యక్షులు వల్లపు మల్లేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బీర్ల సమక్షంలో బిఆర్ఎస్ నుంచి కాంగ్రెసులో చేరిక



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 16(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజవర్గం మాసాయిపేట గ్రామంలో బిఆర్ఎస్ మాజీ వార్డ్ సభ్యురాలు సంగి బుజ్జమ్మ వారి భర్త సంగీ మల్లేష్ ,బిఆర్ఎస్ పార్టీలో చురుకుగా పనిచేసిన వ్యక్తి. కానీ కాంగ్రెస్ పార్టీ చేస్తున్నా ప్రజా పాలనకు ఆకర్షితులై ఆదివారం రోజున ఆలేరు ఆణిముత్యం ముద్దుబిడ్డ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పాండవుల సత్య ప్రకాష్ ,పిఎసిఎస్ డైరెక్టర్ ఏమాల ఎలంధర్ రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ నసీరుద్దీన్ , మండల మహిళా అధ్యక్షురాలు గుడూరు కనకమ్మ , మండల మైనార్టీ అధ్యక్షులు ఎండీ యాకూబ్ అలీ, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు ఎండీ జహంగిర్, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండీ యాకూబ్, గ్రామ మైనార్టీ అధ్యక్షులు ఎండీ బూరాన్, గ్రామ యువజన విభాగం అధ్యక్షులు ముత్యాల హరి బాబు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గజం లక్ష్మీ నరసయ్య, చల్లూరి నాగరాజు , కాంగ్రెస్ నాయకులు కళ్ళెం విజయ జహంగీర్ (మాజి వార్డ్ సభ్యులు), ఉస్మాన్, సుంచు వినోద్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్286వ జయంతి

ఘనంగా నిర్వహించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 16(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం మల్లాపూర్ దగ్గర దేవ నాయకుల మర్రి దాదా దేవుని గుడి వద్ద శనివారం రోజు పెద్ద ఎత్తున ర్యాలీతో వెళ్లి శ్రీ,శ్రీ,శ్రీ, సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతినీ ఘనంగా నిర్వహించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు. ఈ కార్యక్రమంలో కలెక్టర్తోపాటు డిఆర్డిఓ నాగిరెడ్డి, ఆర్డిఓ కృష్ణారెడ్డి మండల తహసీల్దార్ గుగులోత్ దేశ్య నాయక్, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, స్పెషల్ ఆఫీసర్లు,శ్రీ సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, లంబాడా నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు అక్కలు చెల్లెళ్లు తమ్ముళ్లు అందరూ కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


## పాల సిద్దులు మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 16(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం నమిలే గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు, గీత కార్మికుడు పాల సిద్ధులు తాటిచెట్టు పై నుండి జారిపడి మృతి చెందగా అతడి మృతదేహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. వీరివెంటా కాంగ్రెసు పార్టీ నాయకులు ఉన్నారు.

## ఎండుతున్న పోలాలు దిక్కుతోచని స్థితిలో రైతన్నలు





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 16(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపూరం సర్వపల్లి తుక్కాపురం గ్రామాల్లోని రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి పంటచేను పోలాలు నీటి కోరతతో ఎండిపోతున్నాయి అని ఆయాగ్రామాల రైతులు ఆందోళన పడుతున్నారు. భూమిలోని నీరు అడుగంటటంతో బావులు,బోరుబావులు ఎండిపోతున్నాయి అని చేతికి అందోచిన పంట ఎండిపోయి పశువులు, గొర్రెల మేతకు అమ్ముకునే పరిస్థితులు నెలకొన్నాయి అని ఆవేదన చెందుతున్న రైతులు. పంట పొలాలు ఎండిపోతున్నాయి అని బోర్లు వేస్తున్న రైతన్నలు. వారి ఆశలకు బోర్లల్లో నీరు పడకపోవడంతో ఆడియాశలై బోర్ల కోసం చేసిన అప్పులు తీర్చే దారిలేక తల్లడిల్లుతున్నారు. అప్పులు ఇచ్చిన వారు అడగటం మరలా అప్పులు పుట్టక పోవడంతో మనోవేదనతో ఆత్మహత్యలే శరణం అంటున్న రైతున్నలు. ప్రభుత్వం పంటలు ఎండిపోయిన వివరాలను వ్యవసాయ అధికారులతో సేకరించి ఎండిన వరిచేనుల పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నారు.

## విజ్ఞాన విహారయాత్రలో కోటగుళ్లను సందర్శించిన సిరిసిల్ల విద్యార్థులు



**గణపురం, ఫిబ్రవరి 16 (తరంగాలు):** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ ను రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం బండి లింగంపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు విజ్ఞానవిహారాయాత్రలో భాగంగా కోటగుళ్లను సందర్శించారు. ఆలయ విశిష్టతను శిల్ప సౌందర్య గొప్పతనాన్ని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు అనంతరం ఆలయ ప్రాంగణంలో ఫోటోలు వీడియోలు చిత్రీకరించుకున్నారు. ఈ యాత్రలో పాఠశాల హెచ్ఎం రాజు ఉపాధ్యాయులు మోహన్ రెడ్డి, సుజాత, శివకుమార్, రూప, నవ్య, రేణుక, పాల్గొన్నారు.

## తాటిచెట్టు మీద నుంచి కిందపడి మృతిచెందిన పాల సిద్ధులు మృతదేహానికి నివాళులు

అర్పించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 16(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం నెమిలి గ్రామానికి చెందిన గీతా కార్మికుడు పాల సిద్ధులు ప్రమాదవశాత్తు తాటి చెట్టు మీద నుండి శనివారం రోజు కిందపడి చనిపోవడం జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేశారు. కల్లూరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కోరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న పిఎసిఎస్ పాలకమండలి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 16(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఆదివారం రోజు వరకు ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పిఎసిఎస్ పాలకమండలి సభ్యులకు సన్మానం చేసిన పిఎసిఎస్ ఉద్యోగులు. ఈసందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ తోటి పాలకమండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పరిపాలనలో సహకరించిన సభ్యులకు, ఓటు వేసి గెలిపించిన రైతులకు, సహకరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## రిసెప్షన్కి హాజరైన ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 16(తరంగాలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం - నెల్లూరు జిల్లా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు మనవడి రీసెప్షన్లో ఎమ్మార్పీఎస్ అధినేత, మహాజన నేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదివారం రోజు హాజరై నూతన వధువరులను ఆశీర్వదించారు.

## పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 16(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ఆదివారం రోజు ఆలేరు నియోజకవర్గంలో పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించినారు. వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన పూర్వ విద్యార్థులు

**2008-2009 వ సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు**



**ఆలేరు ఆర్సీ,ఫిబ్రవరి 16(తరంగాలు):** తమతో బాల్యంలో చదివిన స్నేహితుడు నేడు తండ్రిని కోల్పోయి కష్టాల్లో ఉన్న స్నేహితునికి అండగా ఉండాలని తలచి చిరుసాయం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన కొమ్ము నరేష్ తండ్రి నర్సయ్య మరణించారు. వారితో చదువుకున్న 2008-2009 వ సంవత్సరం, 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులు అప్పటి ప్రధానోపాధ్యాయులు వెంకన్న స్పూర్తితో వారి కుటుంబానికి 14,050 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారు మాట్లాడుతూ చిన్నప్పుడు కలిసి చదువుకున్నాము కష్టాల్లో ఉన్న స్నేహితులకి అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నెబోయిన రవికుమార్, బోలుగుల్ల నరేష్,మోత్కూర్ శేఖర్, బైరోజు నరేష్, 2008-2009వ సంవత్సరం,10వ తరగతి బ్యాచ్ స్నేహితులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే కాంగ్రెస్ పార్టీని ఎవరూ కాపాడలేరు

**-హామీల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 20 న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద జరిగే మహా ధర్నాను జయప్రదం చేయండి. సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కామ్రేడ్ హలావత్ లింగన్న..**




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 16 (తరంగాలు)** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే కాంగ్రెస్ పార్టీని భవిషత్ లో ఎవరూ కాపాడలేరని,హామీలను అమలు చేయకుంటేనూ కూడా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎక్కడికక్కడ పెద్ద ఎత్తున నిలవేయడం కాయమని సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హలవత్ లింగన్న స్పష్టం చేశారు.ఆదివారం నాడు మహబూబాబాద్ పట్టణంలోని సామ పూలక్క నగర్ బట్టు అంజయ్య నగర్ కాలనీలలో ఫిబ్రవరి 20 న సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని గోడ ప్రతులను ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా కామ్రేడ్ లింగన్న మాట్లాడుతూ, రాష్ట్రాభివృద్ధి కోసం ప్రత్యామ్నాయ ఆర్థిక వనరులను, ఆదాయాన్ని సమకూర్చుకునే దిశగా,ఆలోచన చేయకుండా గత పది సంవత్సరాల బీ ఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని మొత్తం అప్పుల కుప్పగా మార్చిందని(చచ్చిన పామును అదే పనిగా కొడితే ఏమాత్రం ప్రయోజనం ఉండదు.)పదే పదే మాట్లాడుతూ తప్పించుకోవడానికి ప్రయత్నిస్తే ప్రజలు క్షమించరని అన్నారు.కొత్త రేషన్ కార్డులను ప్రింట్ చేసి పంపిణీ చేయలేని స్థితిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఎలా నడుపుగలదో ననే సందేహాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు.బీ ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రజలను పదేండ్ల కాలంలో ఏమాత్రం పటించుకోలేదనే కోపంతోనే కేసీఆర్ను ఓడించి కాంగ్రెస్ ను గెలిపిస్తే పాలనలో (అందులో ప్రజా పాలన) మార్పు లేకుంటే ఎలా అని జనార్ధన్,సహదేవ్ ప్రశ్నించారు.రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళు ,,మహిళలకు నెలకు 25 వందలు,వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12 వేలు,రైతు భరోసా,కొత్త పెన్షన్ లు తదితర ఆరు గ్యారెంటీలను ఎట్టి పరిస్థితుల్లోనూ అమలు చేయాల్సిందేనని లేదంటే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలలో దోషిగా నిలబడక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సామ పాపయ్య, బట్టు చైతన్య, ఐ ఎఫ్ టి యు జిల్లా కోశాధికారి తెలబోయిన లక్ష్మయ్య, పట్టణ నాయకులు కుక్కమూడి యాకయ్య, కట్ల నాగరాజు, కుక్కమూడి అనిత, సోమన్న, మలోత్ శ్రీను, దేవేంద్ర, చిల్లా మౌనిక షాబుద్దీన్ మహేష్ సుజాత ప్రమీల ఎల్లమ్మ సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిసి ఐక్యకులాల రౌండు టేబుల్ సమావేశం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 16 (తరంగాలు)** ఆదివారం రోజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు బండారు వెంకటరమణ అధ్యక్షతన మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని తిరుమల గార్డెన్స్ లో అతిథులుగా డాక్టర్ డోలి సత్యనారాయణ, మరియు మురళీధర్ స్వామి పాల్గొని స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ తో పాటు విద్యా ఉద్యోగ రంగాల్లో బీసీల జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇట్టి సమావేశానికి వివిధ బిసి కులాలప్రతినిధులు హాజరు కావడం జరిగింది. అనంతరం ఈ క్రింది తీర్మానాలను ప్రకటించడం జరిగింది

1. బీసీ కులాల రిజర్వేషన్లు చట్టబద్ధత కల్పించాలి
2. బీసీ రిజర్వేషన్ల పట్ల అన్ని రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయానికి రావాలి
3. సుప్రీంకోర్టు 50% రిజర్వేషన్లను మించరాదనే అంశంతో ముడిపెట్టి బీసీ రిజర్వేషన్లు తగ్గించరాదు
4. కులగణలో అందరి కుటుంబాల సర్వే చేపట్టాలి
5. బీసీ కులాల ముస్లిం మైనార్టీలపై చేస్తున్న వ్యాఖ్యలను ఖండిస్తున్నాం
6. రానున్న శాసనసభలో బీసీ రిజర్వేషన్ల బిల్లులను ప్రవేశపెట్టాలి
7. భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ కు సంబంధించి ఐక్యకులాల సమన్వయ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది

ఈ కార్యక్రమంలో మైస నాగయ్య, దుగ్గి గోపాల్, అనుమాండ్ల వెంకటేశ్వర్లు, ఎస్ డి నాజర్, పెండ్యాల రాందాస్,గుదె వీరన్న, బుర్ర గోవర్ధన్, కృష్ణ ప్రసాద్, వేముల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సందడే సందడి

**-ఉత్సాహంగా ఆత్మీయ సమ్మేళనం**

**-వెల్లువిరిసిన ఆనందం ప్రేమానురాగాలు**




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 16(తరంగాలు):** ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర కీలకం ఆట పాటలు, చిలిపి పనులు కష్టం, సుఖం ఇలా ఏదైనా కాని మన వెన్నంటే ఉండి నేనున్నాను అంటూ ధైర్యం చెప్పేదే ఒక స్నేహం. ఆనందం, బాల్యం, స్మృతులు, కరచాలనాలు, చెమ్మగిల్లిన కళ్ళతో అలింగనాలు గురువుల మందలింపులు తలుచుకుంటూ ఒకసారి వయస్సు మరచి పోయి చిన్న పిల్లల కేరింతలతో పాఠశాల అవరణం కోలాహలంగా మారింది. ఈ ప్రాంగణంలో అడుగు పెడుతూనే హెూదాలను మరిచి ఒకరినొకరు ఆత్మీయంగా పలకరిస్తూ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. బొల్లోరుగూడెం ప్రభుత్వ పాఠశాలలో 2004-05 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పండుగగా మారింది.రెండు దశబ్దాల తర్వాత ఎక్కడెక్కడికో వెళ్ళిన వారు కొందరు ఎక్కడెక్కడో స్థిర పడిన వారు కొందరు ఉద్యోగాల్లో కొందరు సహదర్మచరినిలుగా కొందరు వివిధ స్తితుల్లో జీవిస్తూ తమ మిత్రులను కలవాలనే కలంపులో ఆనాటి విద్యార్థులైన కొంత మంది విద్యార్థులకు ఆలోచన కలిగింది. ఈ సమ్మేళనంలో తమ గురువుల బోధనలు తమ కుటుంబ పరిస్థితులు నాటి చిలిపి చేష్టలను క్రమశిక్షణ పేరుతో గురువుల దండనలు తలుచుకుంటూ సాగిన పూర్వ విద్యార్థుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. దివంగతులైన ఉపాధ్యాయులు బ్రహ్మాచారి రాజు తెలుగు పండిట్ లు ఇందిరా సైన్స్ టీచర్ పి ఈ టీ మురళికు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు నాగేశ్వరరావు సుధాకర్ పద్మలత జే.వి.ఆర్ శ్రీనివాస్ వి.టి ఆర్ కూర్మేశ్వర్ రావు సీతారామలక్ష్మి శారద శ్రీనివాస్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఆడిన ఆటలు పాటలు అలరించాయి. వచ్చిన పూర్వ విద్యార్థులు పాఠశాల ఆవరణలో పొద్దు పోయే వరకు గడిపి బరువెక్కిన హృదయాలతో ఎవరి గమ్య స్థానాలకు వారు చేరుకోవడం జరిగింది.

తరంగాలు
జాతీయ దిన పత్రిక
RNI. TELTEL / 2022 / 83463
Tharangalu Daily News Paper

# కులగణన సర్వేలో పాల్గొనని వారు వివరాలు నమోదు చేసుకోవాలి

**-ఇది రీ సర్వే కాదు..ఎవరైతే సర్వేలో సమాచారం ఇవ్వలేదో వారు సమాచారం ఇవ్వడానికి మరొక అవకాశం మాత్రమే**

**-జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ లొక్కుంట్ల ప్రవీన్ కుమార్**



**జనగామ ప్రతినిధి,16ఫిబ్రవరి, తరంగాలు :** కులగణన సర్వేలో పాల్గొనని వారు వివరాలు నమోదు చేసుకోవాలని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ డిపార్ట్మెంట్ చైర్మన్ లొక్కుంట్ల ప్రవీన్ కుమార్ అన్నారు. ఆదివారం జనగామ జిల్లా కేంద్రంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబిసి అధ్యక్షులు లొక్కుంట్ల ప్రవీన్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం నుండి 28 వ తేది వరకు కులగణన సర్వేలో నమోదు చేసుకోవచ్చు అన్నారు.కులగణన వివరాల నమోదుకు మరో అవకాశం ఇచ్చిన తెలంగాణ ప్రభుత్వం కులగణనలో పాల్గొనని వారి వివరాల నమోదు చేసుకొని సద్వినియోగం చేసుకోవాల్లన్నారు.దీని కోసం టోల్ ఫ్రీ నెంబర్ 040-211 11111 ను ఏర్పాటు చేశారు. ఫోన్ చేసిన వారి ఇంటికి వెళ్లి ఎన్యుమరేటర్లు వివరాలు నమోదు చేయనున్నారు.అలాగే ఎంపీడీఓ కార్యాలయాలకు వెళ్లి కూడా వివరాలు నమోదు చేసుకోవచ్చని తెలిపారు. కులగణన సర్వేలో రాష్ట్రంలో 3,56,323 కుటుంబాలు పాల్గొనలేదని అధికారులు తెలిపారని పేర్కొన్నారు. అందరూ వివరాలు నమోదు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ట్రాక్టర్ బోల్తా పడి ఒకరి మృతి





**గణపురం, ఫిబ్రవరి16 (తరంగాలు):** మండలంలోని గాంధీనగర్ మైలారం గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. గాంధీనగర్ గ్రామానికి చెందిన మోటపోతుల రాజు (35) ఆదివారం సాయంత్రం తన సొంత ట్రాక్టర్ పై గ్రామం నుండి మైలారం గుట్ట వైపు వెళ్తుండగా మిషన్ భగీరథ రోడ్డు సమీపంలోకి రాగానే ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడింది దీంతో ట్రాక్టర్ కింద పడిన రాజు కాళ్లు నుజ్జు నుజ్జయ్యాయి. వెంటనే స్థానికులు పరకాల ఆస్పత్రికి తరలిస్తున్న క్రమంలోనే రాజు మృతి చెందాడు. మృతి చెందిన రాజుకు భార్య రజిత ముగ్గురు కుమారులున్నారు.

## ఆరూరి రమేష్ ను పరామర్శించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి





**హన్మకొండప్రతినిధి, 16 ఫిబ్రవరి,తరంగాలు:** వర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ తల్లి అరూరి వెంకటమ్మ ఇటీవల మృతి చెందింది. ఆదివారం కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి, బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి అరూరి రమేష్ ను పరామర్శించి,తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.వీరి వెంట వరంగల్ అర్బన్ కో-అపరేటివ్ బ్యాంకు చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, బిజెపి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జల ప్రేమేందర్ రెడ్డి, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే ధర్మారావు, హన్మకొండ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బన్న ప్రభాకర్, కాజీపేట దర్గా పాక్స్ చైర్మన్ ఊకంటి వనం రెడ్డి,సీ ఏ రాజు,ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.


## 32 వ డివిజన్ నాయకుల పరామర్శ



**వరంగల్ జిల్లా ప్రతినిధి,ఫిబ్రవరి 16,(తరంగాలు)** ఆదివారం రోజు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆదేశాల మేరకు 39 డివిజన్ బిఆర్ఎస్ ముఖ్య నాయకుడు బజ్జూరి వాసు వారి తండ్రి బజ్జూరి వీరేశం స్వర్గస్తులు అయినందున వారి ఆత్మ శాంతి చేకూరాలని నివాళులర్పించిన 32 డివిజన్ ముఖ్య నాయకులు తెలంగాణ సేవా టాక్సీ ఆల్ డ్రైవర్స్ అసోసియేషన్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ధోనికెల ప్రవీణ్ గౌడ్,32 డివిజన్ మైనారిటీ అధ్యక్షులు ఎండి దస్తగిరి,సోషల్ మీడియా మాటేటి శ్యామ్, వేల్పుగొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ఆర్థిక సాయం

**రూ.10 వేలు అందజేసి అండగా నిలిచిన ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి,16ఫిబ్రవరి, తరంగాలు :** పేదింటి ఆడబిడ్డ పెండ్లికి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత,బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారు.మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండలం మైలారం ఎస్సి కాలనీలోని నిరుపేద కుటుంబనికి చెందిన లింగాల కొమురయ్య కుమార్తె వివాహం త్వరలో జరుగనున్న సందర్భంగా వారికీ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు.అనంతరం ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలి

**జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి.. నరసింహస్వామి.**






**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 16 (తరంగాలు)** బీసీ సంక్షేమ శాఖ, ఎస్సీ సంక్షేమ శాఖ, పదవ తరగతి విద్యార్థులకు ప్రేరణ మరియు శిక్షణ తరగతులను మహబూబాబాద్ సోషల్ వెల్ఫేర్ గర్ల్స్ ఆడిటోరియంలో ఆదివారం ప్రారంభం అయింది,ఈ సందర్భంగా జిల్లా అధికారి నరసింహస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అన్ని వసతి గృహాలలో అత్యాధునిక వసతులు , సౌకర్యాలతో కూడిన విద్యను అందించడం జరుగుతుందని. ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు, చదువుకున్న విద్యాసంస్థకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచిచారు, జిల్లా విద్యాశాఖ అధికారి సబ్జెక్టు ఎక్స్పర్ట్స్ లో సబ్జెక్టు వారీగా అరేంజ్ చేయడం జరిగినది, ఇందులో భాగంగా సోషల్ సన్స్ కు ఓం ప్రకాష్ టిచర్ , మ్యాస్ కొరకు సదయ్య టిచర్ ,సోషల్ కొరకు వార్త అశోక్ టిచర్ ,అలాగే హిందీ కొరకు శ్రీధర్ టిచర్ ,ఇంగ్లీష్ కొరకు సత్యనారాయణ టీచర్, బయోసైన్స్ కొరకు రామ్మోహన్, తెలుగు కొరకు సురేష్, టిచర్ ను అరేంజ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమముపై పైన తెలిపిన సబ్జెక్ట్ ఎక్స్పర్ట్స్ తో విజయవంతముగా పూర్తి చేయడమైనది. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ అధికారులు యాలాద్రి, వీరన్న, ఎల్ల స్వామి, శ్రీలత, రజిని, ధనలక్ష్మి, వెంకన్న, హిమబిందు, పూర్ణచందర్, 10వ తరగతి బాల బాలికలు అటెండ్ కావడం జరిగినది.

## నూతన వాటర్ ప్లాంట్ ప్రారంభం.

**రజియా ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే.... డా"మురళీ నాయక్...**





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 16 (తరంగాలు)** ఎమ్మార్పీఎస్ మహబూబాద్ జిల్లా ఇన్చార్జ్ జాతీయ కార్యదర్శి గుగ్గుళ్ళ పిరయ్య మాదిగ ఆహ్వానం మేరకు మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని 26 వార్డు మంద కొమరమ్మ కాలనీలో రజియా వాటర్ ప్లాంట్ ప్రారంభించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళీ నాయక్,ఎమ్మెల్యే వెంట. ఎస్ టి సెల్ రాష్ట్ర నాయకులు వెంకట్ నాయక్, ఏం డి యాకూబ్ పాషా, ఏం డీ రజియా, కత్తుల రేణుక, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు దిలీప్, సైదులు, బిక్షపతి,దాశం రామ్మూర్తి, కిషన్, కాంగ్రెస్ నాయకులు బండి వెంకన్న,యాకన్న, శ్యామ్ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎ ఎస్ రావు నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు తుమ్మల సంధ్య నర్సిరెడ్డిని సన్మానించిన కాశీనాథ్



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 16(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఎ ఎస్ రావు నగర్ డివిజన్ మహిళా అధ్యక్షురాలు తుమ్మల సంధ్య నర్సిరెడ్డిని ఆదివారం రోజున సన్మానించినారు.ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు, మహిళా నాయకురాలులు పాల్గొన్నారు.

## మిర్చికి గిట్టుబాటు ధర క్వింటాలకు రూ 25000, ఇవ్వాలి...

**-మిర్చి పంట దిగుబడి సమయంలో ధర క్వింటా లకు రూ 12000, వేలకు పడిపోవడం..వ్యాపారుల కుట్రే**

**-మార్క్ ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోల కేంద్రాలకు ఏర్పాటు చేసి రైతులకు ఆదుకోవాలి**

**-సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు డిమాండ్ చేశారు.**




**కేసముద్రం, ఫిబ్రవరి 16, (తరంగాలు)** కేసముద్రం, సిపిఎం పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు మార్తినేని పాపారావు, మాట్లాడుతూ, మిర్చికీ మద్దతు ధర క్వింటాకు, 25000 ఇవ్వాలని, మార్క్ ఫెడ్, నాబార్డు సంస్థలద్వారా కొనుగోలు చేయాలని, ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు . కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సవరణలు చేసి, రైతులు కార్మికులు వ్యవసాయ కూలీలు అన్ని వర్గాల ప్రజలకు, సమాన వాటాలు దక్కేలాగా చర్యలు తీసుకోవాలని, 18 వ తారీకు మండల కేంద్రాల్లో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని , పార్టీ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు, పాల్గొని నిరసనను వ్యక్తం చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గోడిశాల వెంకన్న, చాగంటి. కిషన్, అల్పుగొండ.సావిత్ర, జాటోత్. వెంకన్న, నీరుటి జలంధర్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఈటెల రాజేందర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన కళ్లెం శ్రీనివాస్ గౌడ్



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 16(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండల కేంద్రంలో సన్నిధి హోటల్ లో ఈటెల రాజేందర్ ఎంపీని యాదగిరిగుట్ట బిజెపి మండల పార్టీ మాజీ అధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ గౌడ్ ప్రెస్ మీట్లో కలిసి మర్యాద పూర్వకంగా శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నేడు తాజ్పూర్ గ్రామంలో జ్యూట్ బ్యాగులు, పండ్లు పంపిణీ




**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 16(తరంగాలు):** తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలంలోని తాజ్పూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు తాజ్పూర్ గ్రామ ఆపద్బాంధవుడు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతి ఇంటికి జ్యూట్ బ్యాగులతో పాటు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ బి ఆర్ ఎస్ పార్టీ అధినేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు గ్రామంలో పెద్ద ఎత్తున జరుగుతాయని ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొనాలని మరియు ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖః సంతోషాలతో ఉండాలని ప్రార్థన చేయాలని కోరారు.

## భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 16 (తరంగాలు)**
సోమవారం ఉదయం 10:00 గంటలకు మహబూబాబాద్ భారాస పార్టీ కార్యాలయంలో జరిగే కెసిఆర్ పుట్టినరోజు వేడుకల్లో పార్టీ అభిమానులు ,జిల్లా పార్టీ నాయకులు ,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు ప్రతి ఒక్కరు పాల్గొనగలరని మనవి...కవిత మాలోత్భారాస జిల్లా అధ్యక్షులు మాజీ ఎంపీ మహబూబాబాద్..

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్



**హన్మకొండ,16ఫిబ్రవరి, తరంగాలు :**
వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని బట్టుపల్లి ఏజీఆర్ ఫంక్షన్ హాల్లో 45 డివిజన్ అయోధ్య పురం గ్రామానికి చెందిన వేల్పుల రవీందర్ కూతురు వివాహ వేడుకలో మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్,మాజీ సర్పంచ్ గాదం యాదగిరి, మడికొండ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దువ్వ విజయ్,చంటి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# సింగరేణి ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కే.సావిత్రికి అవార్డు



CERTIFICATE

INTERNATIONAL EMINENCE AWARD IN PHYSICAL EDUCATION - 2025

Presented to

Dr. K. Savithri

Physical Director
Singareni Womens Degree College
Kothagudem, Telangana, India

In Recognition of his Outstanding Contribution
in the field of Physical Education at International Level

This award is presented
on 15th February 2025
at Hyderabad, Telangana, India

Chairman
Awards Committee, IFPEFSSA

Gen. Secretary
IFPEFSSA

President
IFPEFSSA





**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 16(తరంగాలు)**
ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫిట్నెస్ అండ్ స్పోర్ట్స్ సైన్స్ఎడ్యుకేషన్ వారి ఆధ్వర్యంలో వాసవి కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ హైద్రాబాద్ లో జరిగిన ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ లో డాక్టర్ సావిత్రికి అవార్డు వరించింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి మహిళా డిగ్రీ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కే.సావిత్రి క్రీడలలో అంతర్జాతీయ స్థాయిలో అత్యున్నత సేవలు అందిస్తున్నందుకుగాను ఆమెకు ఎమినెన్స్ అవార్డ్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్ - 2025 అవార్డు దక్కింది. ఈ అవార్డును సావిత్రి ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ టూరిజం కల్చర్ అండ్ ఆర్కియాలజీ జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా సింగరేణి కళాశాల ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాసరావు ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ సావిత్రి క్రీడా స్ఫూర్తిని ప్రశంసిస్తూ భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో అవార్డులు రావాలని కోరుకుంటూ అభినందనలు తెలియజేశారు. కళాశాల ఈ అవార్డు రావడం తమ యాజమాన్యానికే గర్వకారణమని కరస్పాండెంట్ కే.సునీల్ కుమార్ పేర్కొన్నారు. అంతేకాకుండా కళాశాల లెక్చరర్లు సిబ్బంది డాక్టర్ సావిత్రిని అభినందించారు.

# గిరిజన భూములు అక్రమిస్తే ప్రజలే బుద్ధి చెబుతారు

**-ఎమ్మెల్యే పై శంకర్ నాయక్ ఆరోపణలు మానుకోవాలి**





**కేసముద్రం,ఫిబ్రవరి 16, (తరంగాలు)**
కేసముద్రం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టిపిసిసి సభ్యులు దస్రు నాయక్,కేసముద్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని అనంతాద్రి సేవా ఘడ్ వద్ద సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకల సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాలు స్థానిక ఎమ్మెల్యే ఉత్సవ కమిటీ చైర్మన్ గా గిరిజన సాంప్రదాయ పద్ధతులలో గిరిజనులు ప్రజలతో భారీ ర్యాలీతో వెళ్లి సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారన్నారు. దీనిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్,మురళి నాయక్ ను తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో గెలవాలని అనుచిత వ్యాఖ్యలు చేయడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. దీనిని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ,మహబూబాబాద్ నియోజకవర్గ ఏర్పాటు నుండి ఇప్పటివరకు 50 వేల పై చిలుకు మెజారిటీతో గెలిచిన ఏకైక ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ అని అన్నారు. ఖబర్దార్ శంకర్ నాయక్ నువ్వు రెండు పర్యాయాలు పదివేల లోపు మెజార్టీతో గెలిచిన చరిత్రనీది,నీ చరిత్ర కబ్జా కోర్,అవినీతి సొంత గిరిజన జాతినే మోసగించి చందాలతో ప్రభుత్వ సిడిఎఫ్ నిధులతో నిర్మించిన సంతు సేవాలాల్ గుడి ప్రాంగణం మొత్తం నా సొంత ఇల్లు కష్టార్జితం అని చెప్పడం సిగ్గుచేటు అని,ఆ భూమి మొత్తం ప్రభుత్వ భూమి కాబట్టి దొంగతనంగా తీసుకున్న ఇంటి నెంబర్ను కూడా ప్రభుత్వం రద్దు చేయడం జరిగిందన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ గుడి ఆ పరిసర ప్రాంతం మొత్తం గిరిజన జాతికి చెందినదిగా, గుడి నిర్మాణం చేసి గిరిజన జాతికి అంకితం చేస్తానని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ అన్నారు. దానిని జీర్ణించుకోలేని మాజీ శాసనసభ్యులు శంకర్ నాయక్ దిగజారుడు మాటలు మాట్లాడుచున్నాడని తెలిపారు. ఇకనైనా మానుకోకపోతే గిరిజన జాతి చేతిలో ప్రజాక్షేత్రంలో మరొక్కసారి బుద్ధి చెబుతారని హెచ్చరిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు వాళ్ళు చాలా ప్రమాదకరం. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి,మాజీ సింగిల్ విండో చైర్మన్ బండారు వెంకన్న,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలేపాక నాగరాజు,భూక్య వెంకన్న,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వసంతరావు,అయుబ్ ఖాన్,దామర కొండ ప్రవీణ్,మాజీఉపసర్పంచ్ చిన్న వెంకన్న,తాజుద్దీన్, నవాజ్, బాదావత్ సుమన్,బానోత్ మహేష్,సేవల్,మెండు శేఖర్ రెడ్డి,తేజావత్ మహేష్,వీరు, పాల్గొన్నారు.

# ఆదివాసీల సంస్కృతి-సాంప్రదాయాల అస్థిత్వాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది

**కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు)ఆదివాసి సంరక్షణ సమితి జాతీయ అధ్యక్షులు**

**బుట్టాయిగూడెం,16ఫిబ్రవరి, తరంగాలు :**
ఆదివాసి తెగలు అంతరించిపోకుండా ఉండాలంటే సంస్కృతి,సాంప్రదాయాలు పాటించాలని, ఆదర్శవంతమైన జీవన విధానాన్ని పాటించడంలో దేశంలో ఆదివాసీలు ఆదర్శంగా ఉన్నారని, వాటిని భావితరాలకు పదిలంగా అందించాలనిఆదివాసి సంరక్షణ సమితి ( ఆదివాసి జాగృతి) జాతీయ అధ్యక్షులు కారం సీతారామన్న దొర(ఢిల్లీ బాబు) అన్నారు. బుట్టాయిగూడెం మండలం కామవరం గ్రామంలో ఆదివారం ఆదివాసి వనదేవత శ్రీశ్రీ గుబ్బల మంగమ్మ అమ్మవారి జాతర మహోత్సవం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సీతారామన్న దొర విచ్చేసి అమ్మవారికి చీర, గాజులు,బొట్టు,పసుపు కుంకుమ,బెల్లం,పళ్ళు కానుకలు సమర్పించారు.

**ఈ సందర్భంగా సీతారామన్న దొర మాట్లాడుతూ**
ఆదివాసీల జీవన విధానం, సంస్కృతి పరిరక్షణలో భాగంగా ఆదివాసీల సంస్కృతి, సాంప్రదాయాలు చరిత్రను కాపాడుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు, దట్టమైన అరణ్యం, కొండకోనల మధ్య ఆవాసం, సంప్రదాయాలు, కట్టుబాట్లతో జీవనం, గొప్ప ఐక్యత, అడవితల్లి ఒడిలో నిత్యం ఒదిగి సాగే పయనం ఆదివాసీలదని,ఆదివాసి తెగలకు సంబంధించిన ఇలవేల్పులు, గ్రామ దేవతలు, గద్దెలకు ప్రత్యేక పూజలు చేస్తూ, మన సంస్కృతి సాంప్రదాయం కాపాడుకుంటేనే మన్యం ప్రాంతాలు,పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉంటాయన్నారు. గిరిజనులందరూ గ్రామ దేవతలకు పండుగలు మరవకుండా చేసుకోవాలన్నారు,ఆదివాసీలు ఉన్నతమైన వ్యక్తిత్వం,ప్రత్యేకమైన జీవనశైలి ఆదివాసీల సొంతమన్నారు. ఆదివాసీలు ఈ దేశానికి మూలవాసులని, నీతినిజాయితీకి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్న గిరి మాణిక్యాలు అన్నారు. తమ సంస్కృతిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ భవిష్యత్తుపై కోటి ఆశలు పెట్టుకుని, మనుగడ సాగిస్తున్న అడవి బిడ్డలు ఆదివాసీలు అన్నారు, దేశవాసులకు అనేక ఉత్పత్తులను అందిస్తూ వారి జీవన విధానంలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. ఆదివాసీల ఇలావేల్పులు, గ్రామ దేవతల పండుగల సమ్మేళనం త్వరలో ప్రారంభిస్తామని చెప్పారు. ఆదివాసి జాగృతి ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలను పండుగలు ద్వారానే కాపాడుకోవాలని ఈ సందర్భంగా కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) అన్నారు. అనంతరం కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) ను ఉత్సవ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆదివాసీ సంరక్షణ సమితి- ఆదివాసి జాగృతి రాష్ట్ర అధ్యక్షులు కారం గంగాధర రావు, ఏలూరు జిల్లా అధ్యక్షులు మొడియం రమేష్ బాబు, పీఠాధిపతి వర్స పుల్లారావు, కాక శివశంకర ప్రసాద్, కారం చిన్న అబ్బాయి దొర, సారపు ప్రతాప్ దొర, మడి అప్పన్న దొర, కాకూరి సత్తిరెడ్డి, మడకం శ్రీను, పల్లాల సోమిరెడ్డి, గోగుల రవి, మన్యం పులి, తెల్లం రమేష్ ఆదివాసి జాగృతి సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# బాధిత కుటుంబాలకు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శ,ఆర్థిక సహాయం









**రాయపర్తి,16ఫిబ్రవరి, తరంగాలు :** మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండలంలోని పలు బాదిత కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేశారు.రాయపర్తి మండలం శివరామాపురం గ్రామంలో వివిధ అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న తాటికాయల యాకమ్మ, తాటికాయల రాజు, చెడుపాక ఉప్పలయ్య కుటుంబలను పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆర్థిక సహాయం చేసి,బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం శివరామాపురం గ్రామం సుభాస్ తండాలో వివిధ సమస్యలతో బాధపడుతున్న భూక్యా నంద్యా - కౌసల్య, తేజావత్ సురేందర్ కుటుంబాలను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి పరామర్శించి, 50 కిలోల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేశారు.ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, నాగపూరి సోమన్న గౌడ్, స్థానిక మాజీ సర్పంచ్ చెడుపాక కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షుడు భూక్య జగన్, ఫౌండేషన్ ప్రతినిధులు సంధి దేవేందర్ రెడ్డి,గజవెల్లి ప్రసాద్, కోలా సంపత్, స్థానిక నాయకులు గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చెడుపాక ఎల్లయ్య, ఉపాధ్యక్షులు పసునూరి యకూబ్ రెడ్డి, చెడుపాక ఐలయ్య, పార్టీ నాయకులు చెడుపాక యాకయ్య, అశోక్, చెడుపాక రవి, కృష్ణ మూర్తి, రమేష్, మల్లేష్, మహేందర్, ప్రసాద్, ఐలయ్య, ప్రశాంత్, నాగరాజు, రాజబాబు, భూక్యా సికిందర్, బాదావత్ లచ్చు, భూక్య రవీందర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# బిచ్య నాయక్ తండాలో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు





**-శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతిని,అన్నదాన కార్యక్రమాన్ని సేవాలాల్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 16 (తరంగాలు)** మహబూబాబాద్ మండలం, ఇస్లావత్ తండా గ్రామపంచాయతీ పరిధిలోని బిచ్య నాయక్ తండాలో గిరిజనుల ఆరాధ్య దైవమైన సద్గురు శ్రీ శ్రీ శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతిని, అన్నదాన కార్యక్రమాన్ని సేవాలాల్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ శాసనసభ్యులు డా.భూక్యా మురళీ నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బాల్యం నుండి బ్రహ్మచారిగా ఉంటూ బంజారా సమాజం కోసం, జంతుబలి, మద్యం ఇతర వ్యసనాలకు దూరంగా ఉంటూ జగదాంబ మాతను కొలవాలని ఊరురా తిరుగుతూ బంజారాలకు హిత బోధ చేసేవారని గొప్పతనాన్ని బంజారా సోదరులకు వివరించారు.సేవాలాల్ హిందూ ధర్మం గొప్పతనం గురించి బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావుని గా భావిస్తారు.అమ్మ భవాని అమ్మను పూజించాలని, కానీ ఫలితం ఆశించవద్దని బంజారాలకు బోధించారు. సేవాలాల్ మహారాజ్ బోధనలను బంజారా పౌరులు విధిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోడ లక్ష్మన్ నాయక్,గుగులోత్ నరేష్, భానోత్ వెంకన్న,బానోత్ జహీందర్,బానోత్ శశి,ఇస్లావత్ కేశ్య ,భానోత్ భానుచందర్, భానోత్ వీరన్న ,బోడ సురేష్ ,మహమ్మద్ షకీల్ అహ్మద్, బానోత్ తిరుపతి, బానోత్ వెంకటేష్ , పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మండల అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య

**ఓబిసి మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్**

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 16(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం అత్మకూరు మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఎంతో కృషి చేస్తున్నారని ఆత్మకూరు(ఎం)మండల ఓబీసీ అధ్యక్షులు బీర్ల ఫౌండేషన్ ఇంచార్జ్ బత్తిని ఉప్పలయ్య గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు నుండి హైస్కూల్ వరకు



సెంట్రల్ లైటింగ్ తో కూడిన డబుల్ రోడ్డు పనుల కోసం కోటి 70 లక్షలు మంజూరు చేశారని,సిఆర్ఆర్ ద్వారా లింగరాజుపల్లి, మొరిపిరాల గ్రామాలకు5 కోట్ల 50 లక్షలు,ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా 80 లక్షలు, ఎంఆర్ఆర్ ద్వారా ఆత్మకూరు నుండి కొరటికల్,ఇప్పళ్ళ, పల్లెపహాడ్ వరకు రోడ్డు పనులకు రెండు కోట్ల యాభై లక్షలు మంజూరు చేశారని, మండలంలోని వివిధ గ్రామాల కమ్యూనిటీ హాళ్ల కోసం కోటి రూపాయలను మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. మండలంలోని పలు గ్రామాల చెరువులకు గోదావరి జలాలను సమకూర్చి వ్యవసాయ సాగు కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన వర్షం వ్యక్తం చేశారు.

# సింగపురం ఇందిరను పరామర్శించిన ఎమ్మెల్యే కడియం




**జఫర్గడ్ ప్రతినిధి, ఫిబ్రవరి 16,(తరంగాలు):** టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సింగపురం ఇందిరసోదరుడు కర్రోల భాస్కర్ ఇటీవల మరణించిన విషయం, వారి తండ్రి కర్రోల దేవదానం సంవత్సరికం తెలుసుకొని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డితో కలిసి ఆదివారం వారి స్వగ్రామమైన చేర్యాలలో కర్రోల భాస్కర్ , కర్రోల దేవదానం చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించి, సింగపురం ఇందిర , వారి కుటుంబ సభ్యులకు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు, ఇంచార్జిలు,చైర్మన్లు, ముఖ్య నాయకులు, ఎన్ఎస్ యూ యువ నాయకులు, మహిళ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం నుంచి రావాల్సిన వాటా ఇవ్వండి

**నగర అభివృద్ధికీ నిధులను విడుదల చేయాలని కేంద్ర మంత్రిని కోరిన ఎమ్మెల్యే నాయిని..**





NAINI RAJENDER REDDY
MLA
Warangal West - 105,
Government of Telangana

Res.: 5-3-351, Nai...
Hanumakonda District -506 ...
Mobile: 98490128...
e-mail ID : rajenderreddynaini@gmail.co...

Date: 16-02-2025

To
The Hon'ble Minister for Coal & Mines
Government of India

Sir,

Sub: Development at Thousand Pillars Temple, Hanumakonda – Allotment of funds to KUDA, Warangal for acquisition of land and structure for surrounding development around the temple – Requested – Reg.

I invite kind attention to the subject cited, it is to inform that, earlier the Temple main entrance connected through passage of 20 feet width from National High Way at Northern side and the same was developed by the Kakatiya Urban Development Authority acquiring the lands in the year 2010 and 2016 spending an amount of Rs.12.00 Crores covering the area of 4400 Sq.Yds in which Greenery, Parking, Lighting, Toilets and Northern entrance. Beautification works, light, stage for dancing programme, seating benches, parking and greenery, toilets etc., were taken up and completed with an amount of Rs.1.0 Crore under HRIDAY.

Further, it is to submit that, the KUDA has initiated for acquisition of land and structures around the temple for re-development and beautification covering an area of 3.0 acres with (80) structures in a phased manner. As such an amount of Rs.50.00 Crores required for Land Acquisition of 3.00 acres including (80) Structures payments for completion of the entire development around the temple in order to bring in to the UNESCO recognition.

**హన్మకొండ ప్రతినిధి/తరంగాలు** వరంగల్ నగర అభివృద్ధికీ కేంద్ర ప్రభుత్వ సహాయ సహ కారాలు అందించండి.. మంత్రిని కోరిన ఎమ్మెల్యే నాయిని.. హనుమకొండ నగరానికి విచ్చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసన సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులను కేటాయించాలని స్మార్ట్ సిటీ,అటల్ మిషన్ ఫర్ రిజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్ (అమృత్ )నిధులను విడుదల చేసి నగరాభివృద్ధికి కృషి చేయాలని,కేంద్ర పురావస్తు శాఖలో ఉన్నటువంటి వేయి స్తంభాల దేవాలయ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని వినతి పత్రాన్ని అందించారు.వరంగల్ మహానగర పాలక సంస్థ అభివృద్ధికి పెండింగ్లో ఉన్న బిల్లులను త్వరగతిన ఇప్పించాలని కోరారు.ఈ సందర్భంగా కేంద్రమంత్రి ఎమ్మెల్యే వినతికి సానుకూలంగా స్పందించి నిధుల అమలకు సహకరిస్తానని తెలిపారు.ఎమ్మెల్యే వెంట ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు,ఇ.వి. శ్రీనివాస్ రావు ఉన్నారు.

# మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి..





**హనుమకొండ ప్రతినిధి ,16 ఫిబ్రవరి,తరంగాలు :**తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వ్యవస్థాపకులు జోగినిపల్లి సంతోశ్కుమార్ పిలుపు మేరకు పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి హనుమకొండలోని ఆయన నివాసంలో వృక్షారన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు బిఆర్ఎస్ నాయకులతో కలిసి మొక్కలు నాటారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధకులు కేసీఆర్ మానస పుత్రిక అయిన హరితహారంతో తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చ తెలంగాణగా మార్చడం జరిగిందని తెలిపారు.గడిచిన పదేండ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని అన్నారు. కానీ పదేండ్లలో జరిగిన అభివృద్ధి గడిచిన సంవత్సర కాలంలో కాంగ్రెస్ పాలనలో చాలా నష్టానికి గురైందని అన్నారు.కాంగ్రెస్ బోగస్ హామీలు నమ్మి మోసపోయామని ప్రజలు తెలుసుకున్నారని,కేసీఆర్ రే మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని ప్రజలు ఆకాంక్షిస్తున్నారని అన్నారు.కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.నేడు కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా పరకాల నియోజకవర్గంలోని అన్నిమండల కేంద్రాలలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించాలని,సాధ్యమైనంత వరకు సేవా కార్యక్రమాలు నిర్వహించాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులుపాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ఆహ్వానం



**కాజీపేట,16ఫిబ్రవరి, తరంగాలు :**
మడికొండ మెట్టుగుట్ట శ్రీ స్వయంభు మెట్టు రామలింగేశ్వర స్వామి (శివరాత్రి) నవరాత్రి ఉత్సవాలకు మొదటి ఆహ్వాన పత్రికను వర్ధన్నపేట శాసనసభ్యులు,విశ్రాంత ఐపీఎస్ అధికారి కెఆర్ నాగరాజు కు మెట్టుగుట్ట చైర్మన్ రఘు చందర్ అందజేసి,శివరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాజీపేట మండల పార్టీ అధ్యక్షులు సారం పెల్లి శ్రీనివాస్ రెడ్డి, మెట్టుగుట్ట చైర్మన్ రఘు చందర్, 64వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ బైరి లింగమూర్తి, ఎక్స్ వైస్ ఎంపీపీ బిల్ల రవీందర్, 64వ డివిజన్ అధ్యక్షులు కుర్ల మోహన్, 46వ డివిజన్ అధ్యక్షుడు వస్కులనాగరాజు, నగర ఉపాధ్యక్షులు వస్కుల శ్రీను, ఇందిరమ్మ కమిటీ నెంబర్ కొత్త కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.

## రాణా ప్రతాప్ మాతృమూర్తికి ఘన నివాళులు



**నర్సంపేట ఫిబ్రవరి 16 తరంగాలు :**
బిజెపి వరంగల్ జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి గోగుల రాణా ప్రతాపరెడ్డి, రాణి రుద్రమ మాతృమూర్తి, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు రాయిడి రవీందర్ రెడ్డి సోదరిమణి గోగుల జయశ్రీ ఆదివారం ఉదయం హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో మరణించింది. నర్సంపేట పట్టణంలోని వారి స్వగృహంలో గోగుల జయశ్రీ పార్థివదేహానికి పలువురు రాజకీయ నాయకులు ప్రముఖులు ఘన నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గోగుల జయశ్రీ మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపి కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులు అర్పించిన వారిలో బి ఆర్ ఎస్ నాయకులు మచ్చిక నరసయ్య, ఈర్ల నరసింహారాములు, ప్రజాప్రతినిధులు మాజీ కౌన్సిలర్లు వార్డు అధ్యక్షులు పార్టీ నాయకులు యూత్ నాయకులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. బిజెపి నియోజకవర్గ కన్వీనర్ వద్దేపల్లి నరసింహ రాములతో పాటు పలువురు పార్టీ నాయకులు నివాళులు అర్పించారు. గౌడ జన హక్కుల పోరాట సమితి మూకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ పూలమాలవేసి నివాళులు అర్పించారు.

## ఆర్మీ జవాను కి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 16 (తరంగాలు)**
మహబూబాబాద్ జిల్లా,గూడూరు మండలం, ఉట్ల గ్రామానికి చెందిన లింగాల వెంకటేశ్వర్లు విధుల్లో ఉండి భవనంపై నుండి పడి గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ మృతి చెందిన కీఎఎశేఎఎ లింగాల వెంకటేశ్వర్లు (సీఆర్పీఎఫ్) జవాను వర్ధంతి సందర్భంగా వారి ఇంటికి వెళ్లి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. దేశం కోసం తన ప్రాణాన్ని ప్రాణంగా పెట్టి విధులు నిర్వహించి విధుల్లో అనుకోకుండా జరిగిన సంఘటన చింతిస్తున్నాము వారికి మేము అన్ని విధాలు అండగా ఉంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించిన ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**ధర్మారం - తరంగాలు :**
మండలంలోని కానంపల్లి గ్రామానికి చెందిన గడ్డం అజయ్ ఇటీవల గడ్డిమందు తాగి మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదివారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. విప్ వెంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అక్రమాలు,అన్యాయాలకు కేరాఫ్ అడ్రస్ మీరు

**-కాలనీవాసులు యూనిటీగా ఉంటే ఎక్కడ అక్రమాలు, అన్యాయాలు బయటపడతాయని... కాలనీ వాసులు ఐక్యమత్యం లేకుండా చేస్తుంది మీరు కాదా...**
**-సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుంటే అడుగడుగున అడ్డుకుంటుంది మీరు కదా...**
**-సాయి ప్రియ కాలనీ వాసులను నిండా ముంచి కోట్ల రూపాయల కొల్లగొట్టింది మీరు కాదా...?**
**-ఇప్పటికీ ఎన్నో కుటుంబాలు రోడ్లమీద పడ్డాయి దానికి కారణం మీదు కాదా..?**
**-ఆరోపించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఈశ్వర్ రెడ్డి**



**మేడిపల్లి ,తరంగాలు :**
పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ సాయి ప్రియ కాలనీలో డబుల్ రిజిస్ట్రేషన్ దందాలకు తెరలేపి.. అసలు కొనుగోలుదారులను భయభ్రాంతులకు గురిచేస్తూ అన్యాయంగా ఫ్లాట్లు దోచుకుంటుంది మీరు కాదా అని విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి అన్నారు.సాయి ప్రియ కాలనీ వాసులను ఎంత మోసం చేసింది మర్చిపోవడానికి దాటవేట ధోరణి ప్రదర్శిస్తూ సాయి ప్రియ కాలనీవాసులను ఏమార్చాలని ప్రయత్నిస్తూ..మీరు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తూ మళ్లీ లబ్ధి చెందాలని డ్రామాలాడుతూ కాలనీకి ఎంతో అభివృద్ధి చేసిన కార్పొరేటర్ పై అబద్ధపు ప్రచారాలు ఇకనైనా మానుకోండి కోఆప్షన్ హెచ్చరించారు.సాయి ప్రియ కాలనీ పై దయలేదా అని ప్రశ్నిస్తున్న మీకు.. ఆ కాలనీవాసుల తరఫున నేను మిమ్మల్ని ప్రశ్నలు అడుగుతున్నాను... ఇప్పటికీ సాయి ప్రియ కాలనీవాసులో నివాసనం ఉంటున్న వారిని ఎందుకు భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.. డబుల్ రిజిస్ట్రేషన్ లతో అమాయకులను ఎందుకు మోసం చేస్తున్నారు.. మౌలిక వసతులు కల్పించలేదు సాయి ప్రియ పై దయలేదా అని ప్రశ్నిస్తున్న మీకు ఇప్పటివరకు చేసిన అభివృద్ధి కనిపించడం లేదా.. లేక ఎవరికో బినామీగా ఉన్న మీరు.. చేసిన అభివృద్ధిని చూడకుండా కళ్ళు ఉన్న కబోదులు అయ్యారా... కో ఆప్షన్ సభ్యులు అని చెప్పుకునే మీరు ఆ పదవిని ఎందుకు తెచ్చుకున్నారు ఎలా తెచ్చుకున్నారు అసలు మీరు కార్పొరేటర్ గా ఏ పార్టీ నుంచి పోటీ చేశారు.. పోటీ చేసిన అనంతరం ఓటమిపాలై ప్రజల నుంచి తిరస్కారం చెంది.. కోట్ల రూపాయలు వెచ్చించి కోఆప్షన్ సభ్యులుగా పదవి తెచ్చుకొని.. ఆ కోట్లను సంపాదించడానికి సాయి ప్రియ కాలనీ పై.. డంపింగ్ యార్డ్ ఉన్న పక్క స్థలంలో ఒక కాలనీని ఏర్పాటు చేసి అమాయక ప్రజలను మోసం చేసింది మీరు కాదా.. ఇప్పటికీ రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఆ కాలనీలో అడుగుపెట్టి ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు కట్టకూడదని చెప్పినప్పటికీ ఇప్పటికీ నిర్మాణాలు చేపడుతున్నది మీరు కాదా.. సాయి ప్రియ కాలనీలో ఒక దుకాణం ఓపెన్ చేసి ఆ దుకాణం ద్వారా అమాయక ప్రజలకు అక్రమ ఫ్లాట్లను అంటగట్టి.. కాలనీలో ఉన్న పార్కులను ఫెన్సింగ్ పెట్టకుండా.. కాజేయాలని గతంలో అధికారులతో, మేయర్ తో, మంత్రితో కుమ్మక్కయింది మీరు కాదా. సాయి ప్రియ కాలనీ పై అంత ప్రేమ ఉంటే.. ఆ కాలనీ పై కోట్లు సంపాదించిన మీరు కనీసం ఆ కాలనీ వాసులకు ఏమి చేశారో సమాధానం చెప్పాలని తెలియజేశారు. సాయి ప్రియ కాలనీ అభివృద్ధి చెందకుండా అడుగడుగున అడ్డుకుంటుంది మీరే.. ఇప్పటివరకు నాలుగు సార్లు కౌన్సిల్ తీర్మానాలు చేయాలని నిర్ణయించుకున్నప్పటికీ.. చేస్తున్న సందర్భంలో అడుగడుగునా అడ్డుకున్నది మీరు కాదా.. అయినా మీరు ఎన్ని అడ్డంకులు సృష్టించిన కాలనీవాసులకు త్రాగు నీరు అందించాలని లక్ష్యంతో సుమారు రెండున్నర కోట్లతో నీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో పైప్లైన్ ఏర్పాటు చేశాము.. ఇంకా కొద్దిపాటి పనులతో కాలనీకి మొత్తం నీటి సదుపాయం అవకాశం ఉంది.. కాలనీలో సొంత నిధులతో హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేశాము.. ఈ విషయం మీకు తెలియదా. .కాలనీవాసులు ఇప్పటికైనా అక్రమదారుల చేష్టలను ఎండ కట్టండి... ఐక్యమత్యంతో ఉండి ఉన్న సమస్యలపై గళం ఎత్తండి.. మీకు అండగా నేను ఉంటాను. సాయి ప్రియ కాలనీవాసులకు కోరుతున్నది ఒకటే.. కొందరు అక్రమ దారులు చేసే చేష్టల వలన మీ కాలనీలో ఐకమత్యం అనేది లేదు.. కొందరు అక్రమదారులకే వంత పాడుతూ అభివృద్ధి జరగకుండా అడ్డుకుంటున్నారు... వారి తీరును ఎండగట్టాల్సింది మీరే.. మీ సమస్యల పరిష్కారానికి పదవితో సంబంధం లేకుండా పోరాడుతానని ఈశ్వర్ రెడ్డి అన్నారు

## ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిచేయాలి.

**-ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు ఉమా మహేష్.**





**కుత్బుల్లాపూర్ ,తరంగాలు :**
క్రాంతి ఆటో యూనియన్ ఐడిపిఎల్ అడ్డ ఆటో డ్రైవర్ల సమావేశం నేడు గాంధీనగర్ ఏఐటీయూసీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆటో యూనియన్ గౌరవాధ్యక్షులు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ విచ్చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు 12000 ఇస్తామని అదేవిధంగా మీటర్ చార్జీలు పెంచుతామని అనేక వాగ్దానాలు చేసి నేడు వాటిని అమలు చేయడంలో విఫలమైందని వెంటనే ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని కార్మిక సంఘాల్లో ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లు గతంలో సమ్మె నోటీసులు ఇస్తే రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆటో డ్రైవర్ల సమస్యలను నెరవేరుస్తామని చెప్పి నేటికీ రెండు నెలలు గడిచినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడం సిగ్గుచేటు కరమని, రాష్ట్ర ఏఐటీయూసీ ఆటో డ్రైవర్ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు రానున్న రోజుల్లో కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలో కూడా అన్ని ఆటో కార్మిక సంఘాలను కూడగట్టుకుని పెద్ద ఎత్తున ఆందోళనను నిర్వహిస్తామని, కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం రెండు బూర్జువా పార్టీలే కాబట్టి అవి రెండు కూడా వ్యాపారవర్గ దృష్టితోటే పరిపాలన సాగిస్తాయని కార్మిక వర్గ దృక్పథంతో పనిచేయవని కార్మిక వర్గ దృష్టితోటి పనిచేసే ఏకైక పార్టీలు కమ్యూనిస్టు పార్టీలేనని కాబట్టి కార్మిక వర్గ లోకమంతా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో ఉంటే కార్మికులే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి కార్మికుల సమస్యలను పరిష్కరించుకోవచ్చని ఈ విషయాన్ని కార్మిక నాయకులందరూ ప్రజలకు తెలియజేసేలా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్షుడు హరినాథ్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు కుమార్, ఆటో యూనియన్ నాయకులు విజయ్,చందు, పూర్ణ, యాదన్న, నగేష్, తోపాటు సుమారు 40 మంది ఆటో యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్ధరించాలి


**-టీఎస్ జేయు ( తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనిల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్**



**వరంగల్ ,తరంగాలు :**
కోవిడ్ మహమ్మారి వ్యాప్తి చెందిన సమయంలో జర్నలిస్టులకు రద్దు చేసిన రైల్వే రాయితీ పాసులను వెంటనే పునరుద్ధరించాలని టీఎస్ జేయు (తెలంగాణ స్టేట్ జ్గర్నలిస్ట్ యూనియన్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్,వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్యూనియన్ సభ్యులతో కలిసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డిని కోరారు. ఆదివారం నల్గొండ, ఖమ్మం, వరంగల్, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల ప్రచారంలో భాగంగా నగరానికి వచ్చిన కిషన్ రెడ్డిని టీఎస్ జేయు నాయకుల. ఆధ్వర్యంలో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపు పొందిన జర్నలిస్టులందరికీ రైల్వే శాఖ రాయితీ పాసులను పునః ప్రారంభించాలని వినతి పత్రంలో కోరారు. కోవిడ్ మహమ్మారి వ్యాప్తి చెందిన సమయంలో రైల్వే మంత్రిత్వ శాఖ జర్నలిస్టులకు రాయితీ పాసులను రద్దు చేసినప్పటి నుంచి ఎక్రిడేటెడ్ జర్నలిస్టులందరూ వార్తలు, కథనాలు, తదితర ప్రెస్ సంబంధిత పనుల కోసం సొంత ఖర్చులతో ప్రయాణాలు చేస్తున్నారని స్పష్టం చేశారు. అంతేకాకుండా రైలులో ప్రయాణం చేసేటప్పుడు అదనపు మద్దతు అవసరమయ్యే కొన్ని వర్గాల ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగుపరచవలసిన అవసరం ఉందని ఆ లేఖలో మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధులుగా పనిచేసే జర్నలిస్టులకు తక్షణమే రైల్వే శాఖ రాతిపాసులను నా ప్రారంభించేలా ప్రత్యేక దృష్టి సాధించాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని కోరారు.

ఈ కార్యక్రమంలో టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి ఆవునూరి కుమారస్వామి, ఉపాధ్యక్షులు బత్తుల సత్యం, కందికొండ గంగరాజు, నీరుటి శ్రీహరి, మంచోజు హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.


# త్వరలో ఏపీలో ఎమ్మెల్సీ ఎన్నికలు




**అమరావతి:తరంగాలు**
ఏపీలో త్వరలో తూర్పు గోదావరి-పశ్చిమ గోదావరి ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్నాయి. ఫిబ్రవరి 27న పోలింగ్ జరగనుండగా, మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో, సీఎం చంద్రబాబు ఉభయ గోదావరి, ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల నేతలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నేతలు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయం సాధించాలని ఆకాంక్షించారు. కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా పనిచేయాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి ఎన్నిక మనకు పరీక్ష వంటిదే%ఔ% అన్ని ఎన్నికల్లోనూ విజయం సాధించాలి అని స్పష్టం చేశారు.

# అదనపు కట్నం ఇవ్వనందుకు హెచ్ఐవీ ఇంజెక్షన్

### ఉత్తరాఖండ్‌లో కోడలిపై అత్తింటివారి దారుణం



**హరిద్వార్‌తరంగాలు**
అదనపు కట్నం చెల్లించలేదనే కోపం తో అత్తింటివారు కోడలికి హెచ్ఐవీ ఇన్ఫెక్టెడ్ ఇంజెక్షన్‌ను ఇచ్చారని బాధితురాలి తండ్రి ఆరోపించారు. ఉత్తరాఖండ్‌లోని హరిద్వార్ ప్రాంతానికి చెందిన అభిషేక్ వురపు సచిన్‌కు సోనాల్ సైనీని ఇచ్చి 2023లో వివాహం చేశారు. ఓ కారు, రూ.15 లక్షల నగదు వరునికి కట్నంగా ఇచ్చారు. కొంత కాలం తర్వాత స్కార్పియో కారు, రూ.25 లక్షలు కట్నంగా ఇవ్వాలని వరుని బంధువులు డిమాండ్ చేశారు.అందుకు సోనాల్ తండ్రి అంగీకరించలేదు. దీంతో అభిషేక్ బంధువులు సోనాల్‌కు హెచ్ఐవీ ఇన్ఫెక్టెడ్ ఇంజెక్షన్ ఇచ్చారు. దీంతో ఆమె ఆరోగ్యం క్షీణించడం ప్రారంభమైంది. వైద్య పరీక్షల్లో ఆమెకు హెచ్ఐవీ పాజిటివ్ అని తేలింది. ఆమె భర్త అభిషేక్‌కు హెచ్ఐవీ నెగెటివ్ అని తెలిసింది. దిగ్భ్రాంతికి గురైన సోనాల్ తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కానీ పోలీసులు పట్టించుకోలేదు. బాధితులు వెంటనే కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు గంగోహ్ కొత్వాలి పోలీసులు కేసు నమోదు చేశారు. సోనాల్‌పై దాడి, హత్యాయత్నం, వరకట్న వేధింపులకు పాల్పడినట్లు అభిషేక్‌తోపాటు అతని తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులపై కేసు నమోదు చేశారు.

# ఆస్తి కోసం తల్లిదండ్రులను చంపిన కొడుకు



**హైదరాబాద్:తరంగాలు**
ఉత్తరప్రదేశ్‌లో దారుణ సంఘటన జరిగింది. ఆస్తి కోసం కన్న తల్లిదండ్రులను కొడుకు హత్య చేశాడు. యూపీలోని మోహన్‌లాల్‌గంజ్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. జబరులి గ్రామంలో జగదీష్ వర్మ (70), అతని భార్య శివప్యారి (68) నివాసముంటున్నారు. వారి పెద్ద కొడుకు బ్రిష్కిత్ అలియాస్ లాలాతో వారికి ఆస్తి విషయంలో వివాదం నడుస్తోంది. శనివారం రాత్రి వారి మధ్య మళ్లీ వివాదం చెలరేగగా, లాలా సుత్తితో వారిని దారుణంగా కొట్టాడు. ఇద్దరూ చికిత్స పొందుతూ మరణించారు.

# రాహుల్ ది బ్రాహ్మణ కుటుంబం

**హైదరాబాద్:తరంగాలు**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కులంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు చేయడం%ఔ% దాంతో బీజేపీ నేతలు రాహుల్ గాంధీని టార్గెట్ చేయడం తెలిసిందే. ఈ క్రమంలో, కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి స్పందించారు. రాహుల్ గాంధీది బ్రాహ్మణ కుటుంబం అని వెల్లడించారు. దీనిపై ఏవైనా సందేహాలుంటే బండి సంజయ్ తెలుసుకోవాలని హితవు పలికారు. రాజకీయాల కోసం రాహుల్ గాంధీ కుటుంబం ఏనాడూ కులాన్ని వాడుకోలేదని స్పష్టం చేశారు. సోనియా గాంధీ క్రిస్టియన్ అని బండి సంజయ్ మాట్లాడుతున్నారు%ఔ% తండ్రి కులమే పిల్లలకు వర్తిస్తుందని బీజేపీ నేతలకు తెలియదా? అని జగ్గారెడ్డి ప్రశ్నించారు.

# భారత్‌కు భారీ షాక్ ఇచ్చిన అమెరికా..



**హైదరాబాద్‌తరంగాలు**
అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్, బంగ్లాదేశ్ సహా పలు దేశాలకు భారీ షాక్ ఇచ్చారు. భారత్‌లో ఓటరు శాతాన్ని పెంచేందుకు ఇప్పటి వరకు అందిస్తున్న 21 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.182 కోట్లు) సాయాన్ని నిలిపివేశారు. ప్రపంచ బిలియనీర్ ఎలాన్ మస్క్ సారథ్యంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్స్ (డీవోజీఈ) తాజాగా ప్రకటించింది. అలాగే, బంగ్లాదేశ్‌ను రాజకీయంగా బలోపేతం చేసే లక్ష్యంతో కేటాయిస్తున్న 29 మిలియన్ డాలర్ల (దాదాపు రూ. 251 కోట్లు) సాయాన్ని కూడా నిలిపివేసింది. అంతర్జాతీయ సాయంలో విస్తృతంగా విధిస్తున్న కోతల్లో భాగంగానే అమెరికా ఈ నిర్ణయం తీసుకుంది. భారత్, బంగ్లాదేశ్‌లో ఎన్నికల ప్రక్రియ, రాజకీయ స్థిరత్వాన్ని మెరుగుపరిచే ఉద్దేశంతో ఇప్పటి వరకు ఈ గ్రాంట్‌ను అందిస్తోంది. డొనాల్డ్ ట్రంప్, మోడీ సమావేశమైన కొన్ని రోజులకే అమెరికా ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. బడ్జెట్‌లో కోతలు లేకపోతే అమెరికా దివాలా తీస్తుందని మస్క్ ఇటీవల పలుమార్లు నొక్కి చెప్పారు. ఇప్పుడు బడ్జెట్‌లో కోత విధించడం ద్వారా భారత్, బంగ్లాదేశ్‌కు అందిస్తున్న సాయాన్ని నిలిపివేస్తున్నట్టు ప్రకటించింది. అమెరికా తాజా నిర్ణయంతో మరికొన్ని దేశాలకు కూడా సాయం నిలిచిపోనుంది.

# పేరు మార్చుకోవడం ప్రాథమిక హక్కు

### -అలహాబాద్ హైకోర్టు కీలక తీర్పు



**అలహాబాద్ తరంగాలు**
పేరు ఎంపిక చేసుకోవడం లేదా మార్చుకోవడం భారత రాజ్యాంగం ప్రకారం ప్రాథమిక హక్కని అలహాబాద్ హైకోర్టు కీలక తీర్పును వెలువరించింది. సమీర్ రావు అనే వ్యక్తి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు ఈ తీర్పు చెప్పింది. తన స్కూలు సర్టిఫికెట్స్‌లో తన పేరును షానవాజ్ నుంచి మొహమ్మద్ సమీర్ రావుగా మార్చాలని కోరుతూ ఆ వ్యక్తి పిటిషన్ దాఖలు చేశారు. తన అభ్యర్థనను తిరస్కరించడం ప్రాథమిక హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుందని పిటిషనర్ వాదించాడు.పేరు మార్చుకునే హక్కు రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులలో ఒకటని శనివారం వెలువరించిన తీర్పులో కోర్టు పేర్కొంది. రాజ్యాంగంలోని 19(1)(ఎ) అధికరణ కింద వాక్ స్వాతంత్ర్యం, 21వ అధికరణ కింద వ్యక్తిగత స్వేచ్ఛ, 14వ అధికరణ కింద సమానత్వ హక్కు వంటివి ఇందులో ఉన్నాయని కోర్టు తెలిపింది. వ్యక్తి పేరు ఆ వ్యక్తి గుర్తింపులో కీలక భాగమని, పేరు మార్పు వ్యక్తిగత స్వేచ్ఛలో అంతర్భాగమని కోర్టు పేర్కొంది. స్కూలు రికార్డుల్లో తన పేరును మార్చడానికి ఉత్తరప్రదేశ్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ నిరాకరించడంతో సమీర్ రావు హైకోర్టును ఆశ్రయించారు. సర్టిఫికెట్ జారీ అయిన మూడేళ్లలోపల పేరు మార్పునకు అనుమతిస్తామని పేర్కొంటూ బోర్డు ఓ నిబంధనను ఉటంకించింది. అయితే ఈ నిబంధనను కోర్టు తోసిపుచ్చింది. ఇది ఏకపక్షంగా ఉందని, రాజ్యాంగం నిర్దేశించిన నిష్పాక్షికత, న్యాయం, సమానత్వం సూత్రాలకు భిన్నంగా ఉందని కోర్టు అభిప్రాయపడింది.

# బంగారు గనిలో పెను విషాదం

### - మాలిలో 48 మంది మృతి



**బమాకో : తరంగాలు**
పశ్చిమ ఆఫ్రికా దేశమైన మాలిలో ఘోర ప్రమాదం సంభ వించింది. పశ్చిమ మాలిలో శనివారం ఒక బంగారు గని కుప్పకూలడవంతో 48 మంది కార్మికులు మర ణించారు. పదుల సంఖ్యలో కార్మికులు గాయపడ్డారు. ఆదివారం కూడా ప్రమాద ప్రాంతం వద్ద సహాయక చర్యలు కొనసాగుతు న్నాయని అధికారులు తెలిపారు. పేద దేశమైన మాలి ప్రపంచంలో ప్రముఖ బంగారు ఉత్పత్తి దేశాల్లో ఒకటిగా ఉంది. ఇక్కడ ముడి బంగారాన్ని వెలికి తీసి ఇతర దేశాలకు తరలిస్తుంటారు. అయితే ఇక్కడ గనులను అక్రమంగానూ లేదా ప్రైవేటు వ్యక్తులు నిర్వహిస్తుంటారు. ఈ క్రమంలోనే మాలి బంగారు గనుల్లో ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకుంటాయి. శనివారం జరిగిన ప్రమాదం నెల రోజుల వ్యవధిలోనే రెండోది. శనివారం కొండచరియలు విరిగిపడ్డంతో ఈ ప్రమాదం జరిగినట్టు అధికారులు తెలిపారు. కొంత మంది కార్మికులు నీటిలో కొట్టుకుపోయారని వెల్లడించారు. గల్లంతైన వారి కోసం గాలింపు కొనసాగుతోందని చెప్పారు. కాగా, జనవరి 29న తూర్పు మాలిలో కాలికోరో అనే ప్రాంతంలోని ఒక బంగారు గని కూలడంతో 12 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఎక్కువ మంది మహిళలే. అలాగే, గతేడాది జనవరిలోనూ మాలి రాజధాని బమాకో సమీపంలో జరిగిన దుర్ఘటనలో 70మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం ప్రపంచవ్యాప్తంగా విషాదం రేపింది. మాలి జనాభాలో 2 మిలియన్లు (10శాతం) కన్నా ఎక్కువ మంది మైనింగ్ రంగంపైనే ఆధారపడి జీవిస్తుంటారు. ఎలాంటి రక్షణ ఏర్పాట్లు లేకుండా ప్రమాదకర పరిస్థితుల్లోనూ పనిచేస్తుంటారు.

# ఇంత జనాన్ని ఎప్పుడూ చూడలేదు

-వారిని అదుపు చేయడం సాధ్యపడలేదు
- ఢిల్లీ ప్రమాద ఘటనపై ప్రత్యక్ష సాక్షుల కథనం
- ప్రమాద కారణాలపై భిన్నాభిప్రాయాలు
-మా విన్నపాలు ఎవరూ వినలేదన్న అధికారులు



**న్యూఢిల్లీ తరంగాలు**
'మహా కుంభమేళాకు 12 మందిమి వెళుతున్నాం. అప్పటికి ఇంకా ప్లాట్‌ఫారం పైకి కూడా చేరుకోలేదు. మెట్ల వద్దే ఉన్నాము. నా సోదరి సహా కుటుంబ సభ్యులు జనంలో చిక్కుబడిపోయారు. అరగంట తర్వాత ఆమెను విగతజీవిగా చూడాల్సి వచ్చింది' అంటూ సంజరు అనే బాధితుడు కన్నీరుమున్నీరయ్యాడు. కుంభమేళాలో పుణ్య స్నానాలు ఆచరించేందుకు ప్రయాగరాజ్‌కు రైలులో వెళ్లాలని అనుకున్న వేలాది మంది భక్తుల్లో ఆయన కూడా ఒకరు. ఓ వైపు రైలు రాక ఆలస్యం కావడం, మరోవైపు జనరల్ టిక్కెట్ల అమ్మకం కొనసాగడంతో భారీగా చేరుకుంటున్న ప్రయాణికుల కారణంగా స్టేషన్‌లో సూది మొన మోపే స్థలం కూడా లేకుండా పోయింది. ప్రజలు భారీగా రావడం వల్లనే తొక్కిసలాట జరిగిందని, ఊపిరాడక అనేక మంది స్పృహ కోల్పోయారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు.
అనేక సంవత్సరాలుగా ఢిల్లీ రైల్వే స్టేషన్‌లో వ్యాపారం చేస్తున్న రవికుమార్ అనే వ్యక్తి మాట్లాడుతూ గతంలో ఇంత జనాన్ని ఎన్నడూ చూడలేదని అన్నారు. '12, 14, 15, 16 నెంబర్ ప్లాట్‌ఫారాల వద్ద ఇసుక వేస్తే రాలనంత జనం చేరారు. ప్రయాగరాజ్ వెళ్లే రైళ్లు అక్కడికే వస్తాయి. స్టేషన్‌లో ఉన్న బ్రిడ్జి చాలా చిన్నది. ప్రజలేమో అపరిమిత సంఖ్యలో వచ్చారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి పైన భారీగా జనం చేరారు. ఆ జన సందోహాన్ని ఎవరూ ఊహించలేదు. పండుగల సమయంలో కూడా అంతమంది రాలేదు. అధికారులు, ఎన్‌డీఆర్‌ఎఫ్ సిబ్బంది ఉన్నప్పటికీ ప్రజలను అదుపు చేయడం సాధ్యం కాలేదు' అని వివరించారు. తొక్కిసలాట సమయంలో అక్కడే ఉన్న ఓ పోర్టర్ మాట్లాడుతూ రాత్రి 8.30 గంటల నుండే జనం రావడం మొదలైందని అన్నారు. మృతుల్లో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారని చెప్పారు.
1981 నుండి అదే స్టేషన్‌లో పనిచేస్తున్న మరో పోర్టర్ మాట్లాడుతూ 'గతంలో ఇంత జనాన్ని ఎన్నడూ చూడలేదు. ప్రయాగరాజ్ వెళ్లాల్సిన ప్రత్యేక రైలు 12వ నెంబర్ ప్లాట్‌ఫారం నుండి బయలుదేరాల్సి ఉంది. అయితే దానిని 16వ నెంబర్ ప్లాట్‌ఫారంకు మార్చారు. దీంతో ప్రయాణికులంతా 16వ నెంబర్ ప్లాట్‌ఫారం వద్దకు చేరుకునేందుకు పరుగులు తీశారు.

తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# బిజినెస్

## ఆ కార్ల ఎగుమతుల్లో మనమే కింగ్..

### -భారత్ నుంచి ప్రపంచవ్యాప్తంగా సరఫరా..!




భారత దేశంలో 1999లో మొదలైన హ్యుందాయ్ ప్రస్థానం నేటికీ విజయవంతంగా కొనసాగుతోంది. ఇక్కడి నుంచి దాదాపు 60 దేశాలకు కార్లను ఎగుమతి చేస్తోంది. ఇలా ఇప్పటి వరకూ 3.7 మిలియన్లకు పైగా కార్లను రవాణా చేసింది. హ్యుందాయ్ కార్లకు ప్రపంచ వ్యాప్తంగా ఎందరో అభిమానులు ఉన్నారు. ఆధునిక టెక్నాలజీ, లేటెస్ట్ ఫీచర్లు, అనుకూల ధర కలిగిన ఈ కార్ల విక్రయాలు మార్కెట్ లో జోరుగా సాగుతున్నాయి. ముఖ్యంగా ఐ10 విభాగంలోని ఐ10, గ్రాండ్ ఐ10, గ్రాండ్ ఐ10 నియోస్ కార్లు మన దేశం నుంచి దాదాపు 1.5 మిలియన్ల యూనిట్లకు పైగా ఎగుమతి అయ్యాయి. అలాగే వెర్నా, వెర్నా ట్రాన్స్ ఫార్మ్, ఫ్లూడిక్ తదితర వెర్నా విభాగానికి చెందిన 5 లక్షల యూనిట్లు తయారయ్యాయి. 2024లో ఎక్స్ టర్ మైక్రో ఎస్ యూవీ ఎగుమతులను కంపెనీ ప్రారంభించింది. క్రెటా, అల్కాజార్, వెర్నా, ఎక్స్ టర్, ఐ10 తదితర అనేక మోడళ్లు ఇక్కడి నుంచి విదేశాలకు ఎగుమతి అవుతున్నాయి.సుమారు 25 ఏళ్లలో భారత్ నుంచి దాదాపు 150కి పైగా దేశాలకు కార్లను సరఫరా చేసినట్టు హ్యుందాయ్ కంపెనీ తెలిపింది. ఈ సంస్థకు తమిళనాడులో తయారీ కేంద్రాలు ఉన్నాయి. దక్షిణ కొరియా వెలువల ఈ కంపెనీకి అతి పెద్ద ఎగుమతి దారుగా మన దేశం మారింది. ఇటీవలే దక్షిణాఫ్రికాకు ఎక్స్ టర్ మోడల్ ఎగుమతులు మొదలయ్యాయి. అక్కడి మార్కెట్ లో భారత్ తయారు చేసిన ఎనిమిదో వాహనంగా ఎక్స్ టర్ గుర్తింపు పొందింది. భారత దేశం నుంచి ప్రయాణికుల వాహనాలను ఎగుమతి చేసే అతి పెద్ద సంస్థగా హ్యుందాయ్ మోటారు ఇండియా నిలిచింది. గత 25 ఏళ్లలో 3.7 మిలియన్ యూనిట్లకు పైగా ఎగుమతి చేసి, మన దేశానికి గణనీయమైన ఫారెక్స్ ను సంపాదించి పెట్టింది. అలాగే ప్రపంచ పటంలో మన దేశానికి మంచి గుర్తింపును తీసుకువచ్చింది.

# మహిళలకు శుభవార్త..
# భారీగా తగ్గిన బంగారం ధర

గత రెండు రోజులుగా బంగారం ధరలు పెరుగుతునే వచ్చాయి. పసిడి రేటు అమాంతంగా పెరగడంతో మహిళలు బంగారం కొనాలంటేనే భయపడేవారు. 85 వేల మార్క్‌కు పైగా ఉండటంతో బంగారం ప్రియులు అటువైపు దృష్టి సారించలేదు. వరుసగా బంగారం ధరలు ఎక్కువగా ఉండటంతో పసిడి మీద ఇన్వెస్ట్‌మెంట్స్ కాస్త తగ్గాయి. రేట్లు తగ్గినప్పుడు కొద్దామనే భావన చాలా మందిలో కనిపించింది. వారికి ఊరటను కల్పిస్తూ ఎట్టకేలకు బంగారం ధర దిగి వచ్చింది. ఒక్కరోజు గ్యాప్‌లోనే భారీగా తగ్గింది. సెంట్రల్ బ్యాంక్ కొనుగోళ్లు, ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, అంతర్జాతీయ డిమాండ్ కారణంగా బంగారం ధరలు ఒక్కసారిగా పడిపోయాయి.



**హైదరాబాద్‌లో బంగారం ధరలు..**

ఫిబ్రవరి15వ తేదీతో పోలిస్తే 16వ తేదీన బంగారం ధరల్లో మార్పు కనిపించింది. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు స్వల్పంగా తగ్గాయి. 22 క్యారెట్ల ఆభరణాల గోల్డ్ రేటు 10 గ్రాములకు రూ. 100 మేర తగ్గింది. దీంతో తులం ధర రూ. 78 వేల 900 వద్దకు చేరింది. ఇక 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర 10 గ్రాములపై రూ. 109 మేర తగ్గింది. దీంతో తులం రేటు రూ. 86,070 వద్దకు దిగివచ్చింది.

**స్థిరంగా వెండి ధర..**

హైదరాబాద్ మార్కెట్లో బంగారం ధరలు తగ్గినప్పటికీ వెండి రేటు స్థిరంగా ఉంది. అంతకు ముందు రోజు కిలో వెండి రూ.1000 మేర పెరగడంతో రూ.1,08,000 వద్దకు చేరింది. ఇవాళ ఆ రేటులో మార్పు లేదు.


**హైదరాబాద్:** ఇవాళ వెండి ధర గ్రాము రూ. 108, కిలో రూ. 1,08,000 .

**ఆర్థిక పరిస్థితులతో మార్పులు..**

ప్రస్తుత ఆర్థిక, భౌగోళిక పరిస్థితులు మారడంతోనే బంగారం ధరలో మార్పులు కనిపించినట్లు తెలుస్తోంది. అమెరికా డాలర్‌తో పోలిస్తే భారత రూపాయి విలువ క్షీణించడము దీనికి కారణం. ట్రంప్ పరిపాలన, ఇటీవల సుంకాల ఫలితంగా కూడా బంగారం ధరలు అస్థిరంగా ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితిలో మార్పులు కనిపిండము మరో కారణం.

# ఎస్‌బీఐ గృహ రుణగ్రహీతలకు శుభవార్త

ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐ ప్రామాణిక రుణ వడ్డీ రేట్లను తగ్గించింది. రెపో అనుసంధానిత రుణ రేటు (ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్), బాహ్య ప్రామాణిక రుణ రేటు (ఈబీఎల్‌ఆర్)ను పావు (0.25) శాతం తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. దాంతో ఈబీఎల్‌ఆర్ 9.15 శాతం నుంచి 8.90 శాతానికి దిగిరాగా.. ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్ 8.75 శాతం నుంచి 8.50 శాతానికి తగ్గింది. తగ్గించిన వడ్డీ రేట్లు శనివారం నుంచే అమల్లోకి వచ్చాయి. ఈ నెలలో ఆర్‌బీఐ రెపో రేటును 0.25 శాతం తగ్గించిన నేపథ్యంలో బ్యాంక్ ఆ ప్రయోజనాన్ని తాజాగా రుణగ్రహీతలకు బదిలీ చేసింది.దీంతో ఎస్‌బీఐ నుంచి ఈబీఎల్‌ఆర్, ఆర్‌ఎల్‌ఎల్‌ఆర్ అనుసంధానిత గృహ, వాహన, వ్యక్తిగత రుణాలు తీసుకున్నవారిపై ఈఎంఐ భారం తగ్గనుంది. కాగా, ద్రవ్య సమీకరణ వ్యయ ఆధారిత రుణ రేటు (ఎంసీఎల్‌ఆర్), బేస్ రేటు, బెంచ్‌మార్క్ ప్రైమ్ లెండింగ్ రేటు (బీపీఎల్‌ఆర్) మాత్రం యథాతథంగా కొనసాగుతాయని ఎస్‌బీఐ స్పష్టం చేసింది.




# ఐపీఎల్ 2025 షెడ్యూల్ వచ్చేసింది..
# 65 రోజుల్లో 74 మ్యాచ్‌లు.. ఫైనల్ ఎప్పుడంటే..!

ఐపీఎల్ 2025 హంగామా మొదలైంది. క్రికెట్ అభిమానులు ఎదురుచూస్తున్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ ఎడిషన్ షెడ్యూల్ వచ్చేసింది. మార్చి 22న ఈ సీజన్ మొదలు కానుంది. 65 రోజుల పాటు కొనసాగునున్న ఈ సీజన్‌లో మొత్తం 74 మ్యాచ్‌లు జరగనున్నాయి. లీగ్ దశ మే 18వ తేదీతో ముగుస్తుంది. ప్లే ఆఫ్స్ మే 20 నుంచి 25 వరకు జరగుతాయి. మే 25వ తేదీన కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో ఫైనల్ మ్యాచ్ జరగనుంది. క్వాలిఫైయర్ 2 మ్యాచ్‌కు కూడా ఇదే వేదిక ఆథిత్యం ఇవ్వనున్నది.ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ డిఫెండింగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్, ఇంతవరకూ ట్రోఫీ గెలవని జట్టు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరగనుంది. తొలి మ్యాచ్ కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో జరగనుంది. గత ఏడాది రన్నరప్‌గా నిలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ మార్చి 23వ తేదీనతన సొంత మైదానం ( ఉప్పల్ స్టేడియం)లోనే రాజస్థాన్‌తో తలపడనుంది.




| Match No | Match Day | Date | Day | Start | Home | Away | Venue |
|---|---|---|---|---|---|---|---|
| 1 | 1 | 22-Mar-25 | Sat | 7:30 PM | Kolkata Knight Riders | Royal Challengers Bengaluru | Kolkata |
| 2 | 2 | 23-Mar-25 | Sun | 3:30 PM | Sunrisers Hyderabad | Rajasthan Royals | Hyderabad |
| 3 | 2 | 23-Mar-25 | Sun | 7:30 PM | Chennai Super Kings | Mumbai Indians | Chennai |
| 4 | 3 | 24-Mar-25 | Mon | 7:30 PM | Delhi Capitals | Lucknow Super Giants | Visakhapatnam |
| 5 | 4 | 25-Mar-25 | Tue | 7:30 PM | Gujarat Titans | Punjab Kings | Ahmedabad |
| 6 | 5 | 26-Mar-25 | Wed | 7:30 PM | Rajasthan Royals | Kolkata Knight Riders | Guwahati |
| 7 | 6 | 27-Mar-25 | Thu | 7:30 PM | Sunrisers Hyderabad | Lucknow Super Giants | Hyderabad |
| 8 | 7 | 28-Mar-25 | Fri | 7:30 PM | Chennai Super Kings | Royal Challengers Bengaluru | Chennai |
| 9 | 8 | 29-Mar-25 | Sat | 7:30 PM | Gujarat Titans | Mumbai Indians | Ahmedabad |
| 10 | 9 | 30-Mar-25 | Sun | 3:30 PM | Delhi Capitals | Sunrisers Hyderabad | Visakhapatnam |
| 11 | 9 | 30-Mar-25 | Sun | 7:30 PM | Rajasthan Royals | Chennai Super Kings | Guwahati |
| 12 | 10 | 31-Mar-25 | Mon | 7:30 PM | Mumbai Indians | Kolkata Knight Riders | Mumbai |
| 13 | 11 | 01-Apr-25 | Tue | 7:30 PM | Lucknow Super Giants | Punjab Kings | Lucknow |
| 14 | 12 | 02-Apr-25 | Wed | 7:30 PM | Royal Challengers Bengaluru | Gujarat Titans | Bengaluru |
| 15 | 13 | 03-Apr-25 | Thu | 7:30 PM | Kolkata Knight Riders | Sunrisers Hyderabad | Kolkata |
| 16 | 14 | 04-Apr-25 | Fri | 7:30 PM | Lucknow Super Giants | Mumbai Indians | Lucknow |
| 17 | 15 | 05-Apr-25 | Sat | 3:30 PM | Chennai Super Kings | Delhi Capitals | Chennai |
| 18 | 15 | 05-Apr-25 | Sat | 7:30 PM | Punjab Kings | Rajasthan Royals | New Chandigarh |
| 19 | 16 | 06-Apr-25 | Sun | 3:30 PM | Kolkata Knight Riders | Lucknow Super Giants | Kolkata |
| 20 | 16 | 06-Apr-25 | Sun | 7:30 PM | Sunrisers Hyderabad | Gujarat Titans | Hyderabad |
| 21 | 17 | 07-Apr-25 | Mon | 7:30 PM | Mumbai Indians | Royal Challengers Bengaluru | Mumbai |
| 22 | 18 | 08-Apr-25 | Tue | 7:30 PM | Punjab Kings | Chennai Super Kings | New Chandigarh |
| 23 | 19 | 09-Apr-25 | Wed | 7:30 PM | Gujarat Titans | Rajasthan Royals | Ahmedabad |
| 24 | 20 | 10-Apr-25 | Thu | 7:30 PM | Royal Challengers Bengaluru | Delhi Capitals | Bengaluru |
| 25 | 21 | 11-Apr-25 | Fri | 7:30 PM | Chennai Super Kings | Kolkata Knight Riders | Chennai |
| 26 | 22 | 12-Apr-25 | Sat | 3:30 PM | Lucknow Super Giants | Gujarat Titans | Lucknow |
| 27 | 22 | 12-Apr-25 | Sat | 7:30 PM | Sunrisers Hyderabad | Punjab Kings | Hyderabad |
| 28 | 23 | 13-Apr-25 | Sun | 3:30 PM | Rajasthan Royals | Royal Challengers Bengaluru | Jaipur |
| 29 | 23 | 13-Apr-25 | Sun | 7:30 PM | Delhi Capitals | Mumbai Indians | Delhi |
| 30 | 24 | 14-Apr-25 | Mon | 7:30 PM | Lucknow Super Giants | Chennai Super Kings | Lucknow |
| 31 | 25 | 15-Apr-25 | Tue | 7:30 PM | Punjab Kings | Kolkata Knight Riders | New Chandigarh |
| 32 | 26 | 16-Apr-25 | Wed | 7:30 PM | Delhi Capitals | Rajasthan Royals | Delhi |
| 33 | 27 | 17-Apr-25 | Thu | 7:30 PM | Mumbai Indians | Sunrisers Hyderabad | Mumbai |
| 34 | 28 | 18-Apr-25 | Fri | 7:30 PM | Royal Challengers Bengaluru | Punjab Kings | Bengaluru |
| 35 | 29 | 19-Apr-25 | Sat | 3:30 PM | Gujarat Titans | Delhi Capitals | Ahmedabad |
| 36 | 29 | 19-Apr-25 | Sat | 7:30 PM | Rajasthan Royals | Lucknow Super Giants | Jaipur |
| 37 | 30 | 20-Apr-25 | Sun | 3:30 PM | Punjab Kings | Royal Challengers Bengaluru | New Chandigarh |







| Match No | Match Day | Date | Day | Start | Home | Away | Venue |
|---|---|---|---|---|---|---|---|
| 38 | 30 | 20-Apr-25 | Sun | 7:30 PM | Mumbai Indians | Chennai Super Kings | Mumbai |
| 39 | 31 | 21-Apr-25 | Mon | 7:30 PM | Kolkata Knight Riders | Gujarat Titans | Kolkata |
| 40 | 32 | 22-Apr-25 | Tue | 7:30 PM | Lucknow Super Giants | Delhi Capitals | Lucknow |
| 41 | 33 | 23-Apr-25 | Wed | 7:30 PM | Sunrisers Hyderabad | Mumbai Indians | Hyderabad |
| 42 | 34 | 24-Apr-25 | Thu | 7:30 PM | Royal Challengers Bengaluru | Rajasthan Royals | Bengaluru |
| 43 | 35 | 25-Apr-25 | Fri | 7:30 PM | Chennai Super Kings | Sunrisers Hyderabad | Chennai |
| 44 | 36 | 26-Apr-25 | Sat | 7:30 PM | Kolkata Knight Riders | Punjab Kings | Kolkata |
| 45 | 37 | 27-Apr-25 | Sun | 3:30 PM | Mumbai Indians | Lucknow Super Giants | Mumbai |
| 46 | 37 | 27-Apr-25 | Sun | 7:30 PM | Delhi Capitals | Royal Challengers Bengaluru | Delhi |
| 47 | 38 | 28-Apr-25 | Mon | 7:30 PM | Rajasthan Royals | Gujarat Titans | Jaipur |
| 48 | 39 | 29-Apr-25 | Tue | 7:30 PM | Delhi Capitals | Kolkata Knight Riders | Delhi |
| 49 | 40 | 30-Apr-25 | Wed | 7:30 PM | Chennai Super Kings | Punjab Kings | Chennai |
| 50 | 41 | 01-May-25 | Thu | 7:30 PM | Rajasthan Royals | Mumbai Indians | Jaipur |
| 51 | 42 | 02-May-25 | Fri | 7:30 PM | Gujarat Titans | Sunrisers Hyderabad | Ahmedabad |
| 52 | 43 | 03-May-25 | Sat | 7:30 PM | Royal Challengers Bengaluru | Chennai Super Kings | Bengaluru |
| 53 | 44 | 04-May-25 | Sun | 3:30 PM | Kolkata Knight Riders | Rajasthan Royals | Kolkata |
| 54 | 44 | 04-May-25 | Sun | 7:30 PM | Punjab Kings | Lucknow Super Giants | Dharamsala |
| 55 | 45 | 05-May-25 | Mon | 7:30 PM | Sunrisers Hyderabad | Delhi Capitals | Hyderabad |
| 56 | 46 | 06-May-25 | Tue | 7:30 PM | Mumbai Indians | Gujarat Titans | Mumbai |
| 57 | 47 | 07-May-25 | Wed | 7:30 PM | Kolkata Knight Riders | Chennai Super Kings | Kolkata |
| 58 | 48 | 08-May-25 | Thu | 7:30 PM | Punjab Kings | Delhi Capitals | Dharamsala |
| 59 | 49 | 09-May-25 | Fri | 7:30 PM | Lucknow Super Giants | Royal Challengers Bengaluru | Lucknow |
| 60 | 50 | 10-May-25 | Sat | 7:30 PM | Sunrisers Hyderabad | Kolkata Knight Riders | Hyderabad |
| 61 | 51 | 11-May-25 | Sun | 3:30 PM | Punjab Kings | Mumbai Indians | Dharamsala |
| 62 | 51 | 11-May-25 | Sun | 7:30 PM | Delhi Capitals | Gujarat Titans | Delhi |
| 63 | 52 | 12-May-25 | Mon | 7:30 PM | Chennai Super Kings | Rajasthan Royals | Chennai |
| 64 | 53 | 13-May-25 | Tue | 7:30 PM | Royal Challengers Bengaluru | Sunrisers Hyderabad | Bengaluru |
| 65 | 54 | 14-May-25 | Wed | 7:30 PM | Gujarat Titans | Lucknow Super Giants | Ahmedabad |
| 66 | 55 | 15-May-25 | Thu | 7:30 PM | Mumbai Indians | Delhi Capitals | Mumbai |
| 67 | 56 | 16-May-25 | Fri | 7:30 PM | Rajasthan Royals | Punjab Kings | Jaipur |
| 68 | 57 | 17-May-25 | Sat | 7:30 PM | Royal Challengers Bengaluru | Kolkata Knight Riders | Bengaluru |
| 69 | 58 | 18-May-25 | Sun | 3:30 PM | Gujarat Titans | Chennai Super Kings | Ahmedabad |
| 70 | 58 | 18-May-25 | Sun | 7:30 PM | Lucknow Super Giants | Sunrisers Hyderabad | Lucknow |

**కొత్త వేదికల్లో మ్యాచులు..**

ఐపీఎల్-2025 సీజన్‌లో గతంలో మాదిరిగానే 10 వేదికల్లో మ్యాచులు జరుగుతాయి. అలాగే, ఈ సారి ఐపీఎల్ మ్యాచులకు ఈ సారి కొత్త వేదికల్లోనూ పలు మ్యాచులు నిర్వహించనున్నారు. ఈ సారి మ్యాచులు అహ్మదాబాద్, ముంబయి, చెన్నై, బెంగళూరు, లక్నో, ముల్లన్‌పూర్, ఢిల్లీ, జైపూర్, కోల్‌కతా, హైదరాబాద్, గువాహటి, ధర్మశాలలో జరుగుతాయి. రాజస్థాన్ రాయల్స్ గువాహటిని రెండో హోంగ్రౌండ్‌గా ఎంపిక చేసుకుంది. మార్చి 26, 30 తేదీల్లో ఇక్కడ రెండు మ్యాచులు జరుగనున్నాయి. రాజస్థాన్ జట్టు కోల్‌కతా నైట్ రైడర్స్, చెన్నై సూపర్ కింగ్స్‌తో మ్యాచులు ఆడుతుంది. పంజాబ్ కింగ్స్ తన మూడు హోం మ్యాచ్‌లను ధర్మశాలలో ఆడనుండగా.. మిగిలిన హోం మ్యాచ్‌లు పంజాబ్‌లోని ముల్లాన్‌పూర్‌లో ఆడనున్నాయి.

# ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు షాక్! బాల్ తగిలి గ్రౌండ్‌లో కుప్పకూలిన టీమిండియా స్టార్

ఛాంపియన్స్ ట్రోఫీ మరో మూడు రోజుల్లో ప్రారంభం అవుతున్న టైమ్‌లో టీమిండియాను భయపెట్టే ఘటన జరిగింది. ఇప్పటికే దుబాయ్‌కి వెళ్లిన టీమిండియా ప్రాక్టీస్ మొదలుపెట్టింది. ఈ క్రమంలోనే ఆదివారం దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీలో టీమిండియా ఆటగాళ్లు నెట్ సెషన్స్‌లో పాల్గొన్నారు. అందులో భాగంగా హార్థిక్ పాండ్యా నెట్స్‌లో ప్రాక్టీస్ చేస్తుండగా.. అతను కొట్టిన బాల్ నేరుగా వెళ్లి రిషభ్ పంత్ ఎడమ మోకాలికి తాకింది. దాంతో పంత్ అక్కడే కిందపడిపోయాడు. బాల్ గట్టిగా తాకడంతో పంత్ నొప్పితో విలవిల్లాడిపోయాడు. వెంటనే ఫీల్డింగ్ కోచ్, మెడికల్ టీమ్ పంత్ వద్దకు పరిగెత్తుకు వచ్చింది. హార్థిక్ పాండ్యా సైతం పంత్ వద్దకు వచ్చి సారీ చెప్పాడు.అయితే అక్కడిక్కడే కాస్త ఫస్ట్ ఇచ్చిన తర్వాత మెడికల్ టీమ్ పంత్‌ను డ్రెస్సింగ్ రూమ్‌కు తీసుకెళ్లింది. ఆ ఆ తర్వాత కొద్ది సేపటికి పంత్ ప్యాడ్స్ కట్టుకొని ప్రాక్టీస్ కోసం వచ్చాడు. కానీ, అంత కంఫర్ట్‌బుల్‌గా అనిపించలేదు. మోకాలికి తగిలిన దెబ్బ, గాయంగా మారుతుందా అనే భయం టీమ్ మేనేజ్‌మెంట్‌లో ఉంది. ఇంకా టోర్నీ ప్రారంభం కాకుండానే పంత్ లాంటి మ్యాచ్ విన్నర్ ఇలా నొప్పితో బాధపడుతుండటం క్రికెట్ అభిమానులను కూడా కాస్త కలవరపెడుతోంది. ఇక ఛాంపియన్స్ ట్రోఫీ విషయానికి వస్తే.. టీమిండియా తమ తొలి మ్యాచ్‌ను ఈ నెల 20న బంగ్లాదేశ్‌తో ఆడనుంది.ఆ తర్వాత 23న చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో రోహిత్ సేన తలపడనుంది. అయితే పంత్‌కు తగిలిన దెబ్బ ఇబ్బంది కరంగా మారినా కూడా టీమిండియాకు పెద్ద నష్టం లేదని క్రికెట్ నిపుణులు అంటున్నారు. ఎందుకంటే ఇప్పటికే వికెట్ కీపర్ కమ్ బ్యాటర్‌గా తమ మొదటి ఛాయిస్ కేఎల్ రాహుల్ అని గౌతమ్ గంభీర్ పేర్కొన్న విషయం తెలిసిందే. ఈ లెక్కన పంత్‌కు తొలి రెండు మ్యాచ్‌ల్లో నూ ప్లేయింగ్ ఎలెవన్‌లో చోటు దక్కడం కష్టమే. అయితే కేఎల్ రాహుల్ పూర్తిగా విఫలమైనా, లేదా గాయపడినా, లేక గంభీర్ లెఫ్ట్ రైట్ కాంబినేషన్ ఉండాలని భావించినా పంత్‌కు ప్లేయింగ్ ఎలెవన్‌లో ఆడే ఛాన్స్ రావొచ్చు.



# స్పోర్ట్స్

## భారత్‌తో మ్యాచ్ ఓడినా.. అలా జరిగితేనే మేం హ్యాపీ..

### పాకిస్తాన్ వైస్ కెప్టెన్ ఏం అన్నాడంటే..



క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించేందుకు మరో క్రికెట్ సమరం మొదలవుతోంది. పాకిస్తాన్ వేదికగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఈ నెల 19 నుంచి మొదలు కాబోతోంది. తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్ న్యూజిలాండ్ జట్లు తలపడుతున్నాయి. అలాగే టీమిండియా తమ తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో ఆడనుంది. ఇక క్రికెట్ ప్రేమికులందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూసే ఇండియా -పాకిస్తాన్ మ్యాచ్ ఫిబ్రవరి 23న దుబాయ్‌లో జరగనుంది. భారత్, పాక్ రెండు దేశాల అభిమానులు కూడా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు .ఇండియా-పాకిస్తాన్ మ్యాచ్‌కి సంబంధించిన టికెట్లు ఎప్పుడో హాట్ కేకుల్లా అమ్ముడుపోయాయి. ఈ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు లేనందున కేవలం ఐసీసీ ఈవెంట్స్‌లోనే తలపడుతున్నాయి. దీంతో ఛాంపియన్స్ ట్రోఫీలో జరిగ్గి భారత్-పాక్ మ్యాచ్‌కు విపరీతమైన క్రేజ్ మొదలైంది. ఛాంపియన్స్ ట్రోఫీలో ఇండియా వర్సెస్ పాకిస్థాన్ మ్యాచ్ గురించి పాక్ వైస్ కెప్టెన్ సల్మాన్ అలీ అఘా మాట్లాడుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. పాకిస్థాన్ మాజీ క్రికెటర్ సల్మాన్ భట్‌తో జరిగిన చిట్‌చాట్‌లో తన అభిప్రాయాన్ని వెల్లడించాడు. ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్ అంటే ప్రపంచం మొత్తం స్పెషల్‌గా చూస్తుంది. మైదానంలోకి దిగే ఆటగాళ్లపై ఒత్తిడి విపరీతంగా ఉంటుంది. కానీ, అంతిమంగా అదొక మ్యాచ్ మాత్రమే. ఒకవేళ మేం ఇండియాపై గెలిచి, ఛాంపియన్స్ ట్రోఫీ సాధించలేకపోతే, ఆ విజయంతో ఉపయోగం లేదు. ఒకవేళ మేం ఇండియాపై ఓడిపోయినా ఛాంపియన్స్ ట్రోఫీ గెలిస్తే మాత్రం అది నా దృష్టిలో పెద్ద విషయం. మేం ఇండియాపై గెలవడంతో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ కూడా గెలవాలని కోరుకుంటున్నావని సల్మాన్ పేర్కొన్నాడు.




# ఏంటీ? సంయుక్తకు ఆ పాడు అలవాటు ఉందా?

తెలుగుతో పాటు తమిళ, మలయాళ సినిమాల్లో నటిస్తూ బిజి బిజీగా ఉంటోంది మలయాళ ముద్దుగుమ్మ సంయుక్త మేనన్. పవన కల్యాణ్ నటించిన భీమ్లా నాయక్ మూవీతో టాలీవుడ్ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిందీ ముద్దుగుమ్మ. ఆ తర్వాత కళ్యాణ్ రామ్ సరసన బింబిసారలోనూ నటించింది. సాయి ధరమ్ తేజ్ తో కలిసి విరూపాక్ష సినిమా తో హ్యాట్రిక్ హిట్స్ తో పాటు వంద కోట్ల మూవీని ఖాతాలో వేసుకుంది. ధనుష్ తో చేసిన సార్ కూడా సూపర్ హిట్ కాగా, కల్యాణ్ రామ్ తో చేసిన డెవిల్ యావరేజ్ రిజల్ట్ తో సరిపెట్టుకుంది. మొత్తానికి తెలుగులో 100 పర్సెంట్ స్ట్రైక్ రేట్ తో దూసుకెళుతోంది సంయుక్త. ప్రస్తుతం ఈ క్రేజీ హీరోయిన్ చేతిలో స్వయంభు, అఖండ2 తో పాటు పలు క్రేజీ ప్రాజెక్టులున్నాయి. ఇక సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ ఫుల్ యాక్టివ్ గా ఉంటుందీ అందాల తార. తన లేటెస్ట్ ఫొటోలు, వీడియోలను అందులో షేర్ చేస్తుంటుంది. అలాగే పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ విషయాలను పంచుకుంటుంది. ఇదిలా ఉంటే తాజాగా ఓ ఇంటర్వ్యూలో సంయుక్త చేసినవ్యాఖ్యలు ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి. తన లైఫ్ స్టైల్ గురించి చెప్పే క్రమంలో సంయుక్త కొన్ని సంచలన విషయాలు బయట పెట్టింది. తనకు ఆల్కహాల్ సేవించే అలవాటుందని, కానీ అదే పనిగా తాగనని, ఎప్పుడైనా స్ట్రెస్, టెన్షన్స్ ఎక్కువైనప్పుడు మాత్రమే కొంచెం తీసుకుంటానని ఎలాంటి మొహమాటం లేకుండా చెప్పింది.సాధారణంగా హీరోయిన్లకు ఇలాంటి అలవాట్లున్నా ఎవరూ బయటకు చెప్పుకోవడానికి ఇష్టపడరు. కానీ సంయుక్త మేనన్ మాత్రం ఎలాంటి సంకోచం లేకుండా ముక్కు సూటిగా ఉన్నద ఉన్నట్లుగా చెప్పేసింది. ప్రస్తుతం సంయుక్త కామెంట్స్ విని ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. అదే క్రమంలో ఎలాంటి మొహమాటం లేకుండా, ముక్కసూటిగా ఉన్నది ఉన్నట్లు చెప్పిన ఈ అందాల తార ను చాలా మంది పొగిడేస్తున్నారు.




# మరో ఓటీటీలోకి మలయాళం బ్లాక్ బస్టర్ 'మార్కో'

మలయాళీ నటుడు ఉన్ని ముకుందన్ ప్రధాన పాత్రలో నటించిన రీసెంట్ బ్లాక్ బస్టర్ మార్కో . హనీఫ్ అదేని ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. యాక్షన్ జానర్‌లో ఈ సినిమా వచ్చింది. డిసెంబర్ 20న మలయాళంలో విడుదలైన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ టాక్ తెచ్చుకోవడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద దాదాపు రూ.100 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఇదే సినిమాను తెలుగులో కూడా విడుదల చేయగా.. మంచి వసుళ్లను రాబట్టింది.ఇదిలావుంటే ఈ సినిమా ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. ప్రముఖ ఓటీటీ వేదిక 'సోనీలివ్' ఈ చిత్రం ప్రస్తుతం తెలుగుతో పాటు తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో మార్కో అందుబాటులో ఉంది. అయితే ఈ సినిమా మరో ఓటీటీలో కూడా రాబోతుంది. ప్రముఖ తెలుగు ఓటీటీ వేదిక ఆహా లో ఈ సినిమా ఈ నెల 21 నుంచి మార్కో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు వెల్లడించింది.




# 40ఏళ్ల వయసులో ప్రేమలో పడిన బ్యూటీ..



సినిమా ఇండస్ట్రీలో చాలా మంది భామలు పెళ్లి అనే ఊసులేకుండా సినిమాలు చేస్తూ బిజీగా గడిపేస్తున్నారు. నాలుగు పదుల వయసు దాటినా కూడా పెళ్లి టాపిక్ ఎత్తకుండా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు. యంగ్ హీరోయిన్స్ 10, 20 సినిమాల తర్వాత పెళ్లి పీటలెక్కుతున్నారు. కొంతమంది సీనియర్ హీరోయిన్స్ మాత్రం 40ఏళ్లు దాటుతున్నాకూడా పెళ్లి చేసుకోవడం లేదు .ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్ గా ఎదిగిన ఆమె ఇప్పుడు 40ఏళ్ల వయసులో ప్రేమలో పడ్డాను అని పోస్ట్ చేసింది త్రిష . తెలుగులో ఈ బ్యూటీకి వచ్చిన క్రేజ్ అంతా ఇంతా కాదు. టాలీవుడ్ లో త్రిష దాదాపు అందరు హీరోల సరసన నటించి మెప్పించింది. చిరంజీవి, వెంకటేష్, బాలకృష్ణ సరసన త్రిష. మహేష్ బాబు, పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ లతో కూడా నటించి మెప్పించింది. ఈ మధ్య కాలంలో త్రిష టాలీవుడ్ కు దూరంగా ఉంటుంది. ఎక్కువగా ఆమె తమిళ్ సినిమాల పైనే ఫోకస్ పెట్టింది. మొన్నామధ్య పొన్నియన్ సెల్వన్ ఇసినిమాతో మంచి హిట్ అందుకుంది.ఇప్పుడు తెలుగులో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న విశ్వంభర సినిమాలో త్రిష హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుంది. త్రిష ఇటీవల విదాముయార్చి, ఐడెంటిటీ వంటి చిత్రాలతో ప్రేక్షకులను అలరించింది. ప్రస్తుతం గుడ్ బ్యాడ్ అగ్లీ, తగ్ లైఫ్ వంటి సినిమాల్లో నటిస్తోంది.రీసెంట్ గా త్రిష తన వాలెంటైన్ న యూ పరిచయం చేసింది. "ఫిబ్రవరి 2,2025.. నేను ఇజ్జీని దత్తత తీసుకున్న రోజు. ఆమె నన్ను రక్షించింది. ఆమెను నాకు ఇచ్చి నా జీవితంలోకి వెలుగు వచ్చేలా చేసినందుకు లోగేష్ బాలాచంద్రన్‌కు ధన్యవాదాలు. నా కోసం దేవుడు పంపిన చిన్నారి. ఎప్పటికీ నువ్వే నా వాలెంటైన్" అని త్రిష పోస్ట్ చేసింది.

# శివ కార్తికేయన్ - మురుగదాస్ ప్రాజెక్ట్ నుంచి క్రేజీ అప్‌డేట్

తమిళ దిగ్గజ దర్శకుడు ఏఆర్ మురుగదాస్ గురించి పెద్దగా పరిచయం అక్కర్లేదు. తన కెరియర్‌లో ఎన్నో అద్భుత చిత్రాలను తెరకెక్కించాడు. ఆయన దర్శకత్వంలో వచ్చిన గజిని, తుపాకీ, కత్తి లాంటి సినిమాలు అయితే కోలీవుడ్ ఇండస్ట్రీ హిట్లుగా నిలిచాయి. ఇక తెలుగులో చిరంజీవితో స్టాలిన్.. మహేష్ బాబుతో స్పైడర్ మూవీని తెరకెక్కించారు. హిందీలో కూడా మిస్టర్ ఫర్‌ఫెక్ట్ అమీర్ ఖాన్‌తో గజిని రీమేక్ చేశారు. ఇక చాలా రోజులుగా డైరెక్షన్‌కు దూరంగా ఉంటున్న మురుగదాస్ తాజాగా ఒక ప్రాజెక్ట్ అనౌన్స్ చేసిన విషయం తెలిసిందే.నటుడు శివకార్తికేయన్ – మురుగదాస్ కాంబోలో ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. ఎస్‌కే23 అంటూ ఈ ప్రాజెక్ట్ తెరకెక్కుతుంది. ఈ సినిమాలో సప్త సాగర దాచే ఎల్లో(సప్త సాగరాలు దాటి) ఫేమ్ రుక్మిణి వసంత్ కథనాయికగా నటిస్తుండగా. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ తాజాగా టైటిల్‌తో పాటు గ్లింప్స్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ సినిమా టైటిల్‌ను ఫిబ్రవరి 17న ఉదయం 11 గంటలకు విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది

# ఓ కొత్తరకం ప్రేమకథ

నటుడిగానే కాక, గాయకుడిగా, పాటల రచయితగా, నిర్మాతగా బహుముఖ ప్రజ్ఞ కనబరుస్తున్నారు తమిళ అగ్రనటుడు ధనుష్. ఆయన దర్శకత్వంలో వచ్చిన పా పాండి, రాయన్ చిత్రాలు ప్రేక్షకాదరణ పొందాయి. ఈ క్రమంలోనే ఆయన దర్శకత్వంలో రానున్న మూడవ సినిమా 'నిలవక్కు ఎన్ మేల్ ఎన్నాడి కోబమ్'. ఈ తమిళ సినిమా 'జాబిలమ్మ నీకు అంతకోపమా' పేరుతో తెలుగులోనూ ఫిబ్రవరి 21న విడుదల కానుంది. ఏషియన్ సురేష్ ఎంటైర్టైన్మెంట్స్ ఎల్‌ఎల్‌పి సంస్థ ఈ సినిమాను తెలుగులో విడుదల చేస్తున్నది.ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించారు. జాన్వి నారంగ్ మాట్లాడుతూ 'ఈ సినిమాను తెలుగులో విడుదల చేసే అవకాశం ఇచ్చిన ధనుష్‌గారికి థాంక్స్. ఓ కొత్తరకం ప్రేమకథతో రానున్నాం.' అని చెప్పారు. ఇంకా ఈ సినిమాలో నటించిన అనికా సురేంద్రన్, రబియా, వెంకటేష్ మీనన్, రమ్య రంగనాథన్, పవీష్ కూడా మాట్లాడారు. ఈ చిత్రానికి కెమెరా: లియోన్ బ్రిట్టో, నిర్మాణం: వండర్‌బార్ ఫిల్మ్స్, ఆర్‌కె ప్రొడక్షన్స్.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**